www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
twitter aakshithanews | akshithatelugudaily | epaper.aakshitha.com
సంపుటి : 16
సంచిక: 290
సోమవారం సెప్టెంబర్ 28, 2026
SIMULTANEOUSLY PUBLISHED FROM NALGONDA | RANGAREDDY | HYDERABAD | KHAMMAM | WARANGAL | MAHABUB NAGAR | KARIMNAGAR | NIZAMABAD | AMARAVATHI
చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్ | పేజీలు : 08 | వెల: రూ.5.00




## సీఈసీ నిబద్ధతను ప్రశ్నించడమా?

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**
ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను రాజీనామా చేయమనడం, రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం నిబద్ధతను ప్రశ్నించడాన్ని బట్టి చూస్తే రాహుల్ గాంధీ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నట్లు అనిపిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు ఎన్నికల సంఘం పనిచేయదని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే ఎన్నికల సంఘం సరిగా పనిచేస్తున్నట్లు.. కాంగ్రెస్ ఓటమి పాలైతే ఎన్నికల సంఘంలో అక్రమాలు జరుగుతున్నట్లా.. అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.
బీజేపీని, ప్రజాస్వామ్యాన్ని,

మిగతా 2లో..

## బ్యాంకుల సమ్మె వాయిదా ఐబిఐతో చర్చలకు సై

- 5 రోజుల పని విధానంపై చర్చించేందుకు కమిటీ
- అందరికి ఆమోదయోగ్యమైన పరిష్కారం గుర్తిస్తాం
- అక్టోబరు 2న 'నో యూపీఐ డే' రిటైల్ చెల్లింపులకు అవరోధం




**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**
దేశవ్యాప్తంగా సోమవారం నుంచి మూడు రోజుల పాటు (సెప్టెంబర్ 28-30) నిర్వహించాల్సిన బ్యాంకు ఉద్యోగుల సమ్మె చివరి నిమిషాల్లో వాయిదా పడింది. ఆదివారం రాత్రి ఈ విషయాన్ని

మిగతా 2లో..

## అక్టోబర్ 2న యూపీఐ బంద్!




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**
అక్టోబర్ 2న షాపుల్లో యూపీఐ చెల్లింపులు నిలిచిపోనున్నాయి. ఎందుకంటే 'ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్'(ఏఐఎంఆర్ఏ) అక్టోబర్ 2ను 'నో యూపీఐ డే'గా ప్రకటించింది. అంటే ఆ రోజున దేశవ్యాప్తంగా మొబైల్ ఫోన్ల రిటైల్ స్టోర్లలో యూపీఐ చెల్లింపులను అనుమతించరు. ఏఐఎంఆర్ఏకి ఇతర రిటైల్ వర్తక సంఘాలు కూడా కొన్ని మద్దతు ప్రకటించాయి. రూ. 2,000కు మించిన మర్చంట్ యూపీఐ(వర్తకులకు చేసే) చెల్లింపులపై 0.4శాతం ఎండీఆర్‌ను(మర్చంట్ డిస్కౌంట్ రేటు) కేంద్రం ఇటీవలే ప్రకటించడం గమనార్హం.

మిగతా 2లో..




# పేదింటికి ఆహార భద్రత

- చారిత్రాత్మకం.. సన్నబియ్యం
- ప్రతిష్టాత్మకం స్మార్ట్ రేషన్ కార్డు
- స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒక వినూత్న పథకం
- సన్న బియ్యంతో సంతృప్తి నిచ్చింది
- గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత బ్యూరో:**
పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం ఎంతో సంతృప్తినిచ్చిందని రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నేరేడుచర్ల పట్టణంలోని ఎస్కేఎస్ ఫంక్షన్ హాల్ లో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాల చెందిన అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆయన

మిగతా 2లో..

## భూ చిక్కుముడులకు చెక్

- కొన్ని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న యూఎల్సీ దరఖాస్తులకు మోక్షం
- అర్హత ఉన్న కేసులను పరిశీలించి క్రమబద్ధీకరించాలని ఆదేశాలు
- 22 ఏ చిక్కుముడులను ఒక్కొక్కటిగా విప్పుతున్న ప్రజా ప్రభుత్వం
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలకు కార్యరూపం




- ఇప్పటికే మూడు కీలక నిర్ణయాలు
- తాజాగా యూఎల్సీపై స్పష్టమైన ఉత్తర్వులు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**
కొన్ని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్సీ) దరఖాస్తుల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
గత ప్రభుత్వం 2016లోనే యూఎల్సీ కింద పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు జీవో జారీ చేసినప్పటికీ, దానిని అమలు చేయకపోవడంతో వేలాది దరఖాస్తులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండిపోయాయని తెలిపారు. ఫలితంగా ప్రజలు తమ భూములపై హక్కులు, లావాదేవీల విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.
ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా సహచర క్యాబినెట్ మంత్రులతో చర్చించి 22ఏ సమస్యలకు ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. యూఎల్సీ పెండింగ్ దరఖాస్తులపై తాజా

మిగతా 2లో..

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ ప్రశ్నల వర్షం

- సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనకు ముందు కేటీఆర్ బహిరంగ లేఖ
- 8 వేల ఎకరాల భూమి ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- నేతన్నల బకాయిలు చెల్లించి, నిలిచిన పథకాలు పునరుద్ధరించాలని ప్రశ్న
- రైతు బంధు, రుణమాఫీ హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని కోరిన కేటీఆర్
- కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు తేదీలను ప్రకటించాలని నిలదీత



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దాదాపు మూడేళ్ల తర్వాత తొలిసారిగా సిరిసిల్ల నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నలతో స్వాగతం పలికారు. కేవలం రాజకీయ విమర్శలు, వ్యక్తిగత దూషణలకు పరిమితం కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘమైన బహిరంగ లేఖను విడుదల చేశారు.

**8 వేల ఎకరాల భూమిపై శ్వేతపత్రం ఏది?**

అసెంబ్లీలో సీఎం చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ, సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలు 8 వేల ఎకరాల భూమిని దోచుకున్నారని, అందులో 2,400 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పడం నిరాధారమని కేటీఆర్ అన్నారు. 2014 నుంచి 2023 వరకు జిల్లాలో కేవలం 1,272 ఎకరాల భూ పంపిణీ జరిగిందని, అందులో సిరిసిల్ల నియోజకవర్గంలో 204 ఎకరాలు మాత్రమేనని స్పష్టం చేశారు.

మిగతా 2లో..

## జనగణన జాతీయ బాధ్యత

- ఉగ్రవాదంపై ఉక్కుపాదం
- 138వ మన్ కీ బాత్
- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ
- భారత్ జీరో టాలరెన్స్ విధానశీ
- జనగణనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**
ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదం విషయంలో భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని



పాటిస్తోందని తెలిపారు. ఉగ్రవాదానికి బలమైన, నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందనే విషయాన్ని భారత్ స్పష్టం చేసిందని తెలిపారు. 2016 పాకిస్థాన్?లో ఉగ్రశిబిరాలపై భారత సైన్యం జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ అందుకు నిదర్శనమని అని అన్నారు. గాంధీ జయంతి వేళ స్వచ్ఛతకు సంబంధించి ఆయన ఇచ్చిన నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని మోదీ, ప్రజలను కోరారు. 138వ 'మన్ కీ బాత్'లో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ మేరకు మాట్లాడారు. భారత సైనికులు నియంత్రణ రేఖ దాటి

మిగతా 2లో..

## సీజేపీ నిరసనకు వాంగ్‌చుక్ మద్దతు

**ఈసారి సీఈసీకి వ్యతిరేకంగా పోరు**



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**
భారత ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) అక్టోబర్ 2న నిర్వహించబోయే నిరసనకు సామాజిక కార్యకర్త, పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ తన మద్దతును ప్రకటించారు. అయితే ఈ కార్యక్రమానికి తాను భౌతికంగా హాజరు కాలేకపోవచ్చని తెలిపారు. దేశ నాయకుల్లో జవాబుదారీతనం పెంచే ఎలాంటి కార్యక్రమానికైనా తన మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యానికి వెన్నెముక లాంటిదని, అటువంటి ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగితే ప్రజాస్వామ్యం ఎక్కడ ఉంటుందని వాంగ్‌చుక్ ప్రశ్నించారు. దేశంలో న్యాయం కోసం పోరాడే ప్రతి రాజకీయ పార్టీకి తాను మద్దతుగా ఉంటానని సోనమ్ వాంగ్‌చుక్ చెప్పారు.

మిగతా 2లో..

## ఎమ్మెల్సీ టికెట్ నాకే ఇవ్వండి

**మంత్రి ఉత్తమ్‌కు వట్టికూటి విజ్ఞప్తి**



**సూర్యాపేట, అక్షిత బ్యూరో:**
నల్గొండ - ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఆయా పార్టీల్లో హడావుడి కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆశావహులు టికెట్లు దక్కించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు మొదలు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తన పేరును పరిశీలించాలని టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్.. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మూడు దశాబ్దాలుగా విద్యార్థి నాయకుడిగా, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడిగా జైలుకు వెళ్లి, అనేక కేసులు ఎదుర్కొన్నాను. ఈనాడు, ఆంధ్ర జ్యోతి, టీవీ9లలో జర్నలిస్టుగా, హైకోర్టు న్యాయవాదిగా, సుప్రీంకోర్టు ఎన్ రోల్డ్ అడ్వకేట్‌గా ఉన్నాను. అనేక సామాజిక, వామపక్ష ఉద్యమాల్లో క్రియాశీలక పోరాటాలు చేశాను. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా నాకు అవకాశం ఇవ్వగలరని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు వట్టికూటి రామారావు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదు సత్యం గౌడ్ ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ కసరత్తు

**ఆరుగురి పేర్లతో పీసీసీ జాబితా**

**29న అభ్యర్థుల ప్రకటన**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్రంలో త్వరలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రెండు స్థానాలను కైవసం




చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోంది. ఒకవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సైతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలనే భావనలో ఉంది. ఇప్పటికే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ సైతం ఈ ఎన్నికల్లో గెలుపొందడమే లక్ష్యంగా వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగా పీసీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యతను పలువురికి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 29న అభ్యర్థులను ప్రకటించనుంది. తెలంగాణలో రెండు ఎమ్మెల్సీ స్థానాలపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. త్వరలో జరగనున్న ఈ రెండు సీట్లకు ఆరుగురి పేర్లతో పీసీసీ జాబితా సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో ఖమ్మం-వరంగల్-నల్గొండకు ముగ్గురు పేర్లు, హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్‌కు ముగ్గురుపేర్లు పరిశీలించనుంది. ఈ మేరకు అభ్యర్థుల జాబితా కేసీ వేణుగోపాల్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

మిగతా 2లో..



## పట్టభద్రుల ఓట్లు నమోదు చేయించండి

- పట్టభద్రుల హక్కులకు పోరాడే గొంతు మండలిలో ఉండాలి
- నార్సింగి పట్టభద్రుల సమ్మేళనంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**
పార్టీ కార్యకర్తలు, నాయకులు వారి వారి గ్రామాల్లో ఎక్కడ పట్టభద్రులు ఉన్నా వారి ఓటు హక్కు నమోదయ్యేలా చూసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీగా గెలిచేలా పట్టభద్రులు ఓటు నమోదు చేయించేలా చూసుకోవాలన్నారు. ఆదివారం నార్సింగిలో టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల సమ్మేళనం- 2026 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ

మిగతా 2లో..

## నకిలీ వీసాలపై ఉక్కుపాదం

**హెచ్-1బీ వీసాలో భారీ మార్పులు..!**




**అమెరికా, సెప్టెంబర్ 27 :**
అగ్రరాజ్యం అమెరికాలో ఏడాదిలోగా అత్యంత కీలకమైన హెచ్-1బీ వీసా విధానంలో భారీ మార్పులు రానున్నాయి. విదేశీ కార్మిక వీసాల విషయంలో జరుగుతున్న మోసాలపై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం గత కొంతకాలంగా ఉక్కుపాదం మోపుతున్నది. ఈ క్రమంలో ఈ మార్పులు అనివార్యమని తెలుస్తున్నది. ఈ మేరకు అమెరికా కార్మిక శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆంథోనీ డి'ఎస్పోసిటో స్వయంగా

మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక


## సీఈసీ నిబద్ధతను ప్రశ్నించడమా?

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘాన్ని విమర్శించే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని కిషన్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్, రాహుల్ చేస్తోన్న ఆరోపణలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని కిషన్‌రెడ్డి అన్నారు. ఈసీ అంశంలో కాంగ్రెస్‌కు సహకరిస్తున్న మిత్రపక్షాల వ్యాఖ్యలను కిషన్ రెడ్డి ఖండించారు.

## బ్యాంకుల సమ్మె వాయిదా ఐబిఐతో చర్చలకు సై

(మొదటి పేజీ తరువాయి)

యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ప్రకటించింది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ–బ్యాంకుల యాజమాన్యాల ప్రతినిధి సంస్థ)తో జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. దీంతో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల శాఖలు యాథావిధిగా పనిచేయనున్నాయి. వారంలో ఐదు రోజుల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని, మరికొన్ని కీలక డిమాండ్లతో యూఎఫ్‌బీయూ మూడు రోజుల సమ్మెను తలపెట్టింది. ఉద్యోగులపై పని భారం అధికంగా ఉన్నందున వారంలో సోమవారం నుంచి శుక్రవారం వరకే పనిదినాలు ఉండాలని బ్యాంకు ఉద్యోగులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి నెలా రెండవ, నాల్గవ శనివారాలు బ్యాంకు ఉద్యోగులకు సెలవులుగా ఉన్నాయి. అదే మాదిరి మిగిలిన అన్ని శనివారాలను సెలవుగా ప్రకటించడంపై చర్చించేందుకు ఐబీఏ, యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు యూఎఫ్‌బీయూ ప్రకటించింది. "ఈ కమిటీ అన్ని ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తుంది. భాగస్వాములు అందరితో చర్చించి.. కష్టమర్లు సహా అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని గుర్తిస్తుంది"అని యూఎఫ్‌బీయూ తన ప్రకటనలో పేర్కొంది. స్కేల్ 4, అంతకు మించిన అధికారులకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకానికి (పీఎల్ఐ) సంబంధించి పథకంలోనూ సవరణలపై ఐబీఏతో చర్చలు ప్రారంభిస్తామని తెలిపింది. మిగిలిన పెండింగ్ అంశాలపైనా ఇరువర్గాలు సత్వర పరిష్కారం కోసం చర్చిస్తాయని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత సమ్మెను వాయిదా వేస్తున్నట్టు తెలిపింది. కాగా, సమ్మె ప్రభావం ప్రజలపై భారీగా పడకుండా కేంద్రం చొరవతో ఆదివారం కూడా బ్యాంకులు పనిచేయడం విశేషం.

## జనగణన జాతీయ బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాద స్థావరాలపై చర్యలు చేపట్టడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైందని మోదీ అన్నారు. దేశం చాలా కాలంగా ఉగ్రదాడుల వల్ల ఎదుర్కొన్న బాధకు ఈ చర్య నిర్ణయాత్మక ప్రతిస్పందనగా నిలిచిందని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం 2016లో చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్ ప్రపంచం ముందు భారత్ ఉగ్రవాద వ్యతిరేక విధానానికి ఒక కొత్త ఉదాహరణగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. 2016 సెప్టెంబర్ 18న జమ్మూకశ్మీర్‌లోని ఉరీలో ఆర్మీ శిబిరంపై ఉగ్రదాడి జరిగింది. ఈ దాడికి ప్రతిస్పందనగా సెప్టెంబర్ 28–29 రాత్రి నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్‌లపై భారత సైన్యం సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది.

### జనగణనపై ప్రజలకు పిలుపు

'మన్ కీ బాత్'లో దేశ వ్యాప్తంగా జరుగుతున్న జనగణన ప్రక్రియను కూడా ప్రధాని ప్రస్తావించారు. జనగణనను జాతీయ బాధ్యతగా అభివర్ణించారు. ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని కోరారు. జనగణన సమయంలో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ విధానాన్ని కూడా ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. దేశ జనాభా, సామాజిక–ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమాచార సేకరణలో పౌరుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత దేశంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు యువత ముందుకు రావడాన్ని ప్రధాని ప్రశంసించారు. 'నషా ముక్త్ యువ అభియాన్' ద్వారా యువత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తోందన్నారు. యువత తమంతట తామే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయడంతో పాటు, ఇతరులను కూడా ఆ దిశగా ప్రోత్సహిస్తున్నారని మోదీ చెప్పారు. 'నషా ముక్త్ యువా ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో దేశవ్యాప్తంగా యువత భాగస్వామ్యం పెరుగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించింది.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

పంపినట్లు తెలుస్తోంది. ఇకపోతే ఖమ్మం–వరంగల్–నల్గొండ సీటు ఎంపిక బాధ్యతను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అప్పగించారు. అలాగే వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు హైదరాబాద్ సీటు ఎంపిక బాధ్యతను అప్పగించారు. సామాజిక సమీకరణాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరగనుంది. సెప్టెంబర్ 29న ఢిల్లీలో అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం రానుంది అని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

## నకిలీ వీసాలపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆంథోనీ.. రాబోయే 365 రోజుల్లో విదేశీ కార్మిక వీసా కార్యక్రమంలో కీలక మార్పులు చోటుచేసుకుంటాయని అన్నారు. మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు బృందాలు ఆధారాలు సేకరిస్తున్నాయని చెప్పారు. అరెస్టులకు తాము సిద్ధంగా ఉన్నామని, వాస్తవాలను అమెరికా ప్రజల ముందు ఉంచుతున్నామని అన్నారు. ఈ వ్యాఖ్యలనుబట్టి హెచ్–1బీ వీసా మోసాలపై ప్రభుత్వం ఎంత సీరియస్‌గా ఉందో తెలుస్తున్నది.

నకిలీ వీసా దరఖాస్తులు, వేతనాల్లో అవకతవకలు, కార్మికుల దోపిడీ, అమెరికన్ ఉద్యోగులను తొలగించడం వంటి అంశాలపై అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ చర్యలు ప్రభుత్వ విస్తృత వ్యూహంలో భాగమని స్పష్టమవుతోంది. ఇప్పటికే కొంతమంది హెచ్–1బీ వర్కర్ల ప్రవేశంపై ఆంక్షలను పొడిగించిన ప్రభుత్వం.. వీసా దరఖాస్తులను సమీక్షించేటప్పుడు కంపెనీలు గతంలో ఉద్యోగులను తొలగించిన చరిత్రను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఏజెన్సీలను ఆదేశించింది.

స్థానిక టెక్ ఉద్యోగాలను విదేశీ నిపుణులతో భర్తీ చేయకుండా నిరోధించేందుకు గతంలో 'ప్రాజెక్ట్ ఫైర్‌వాల్' వంటి కార్యక్రమాలను కూడా చేపట్టారు. కొన్ని కంపెనీలు, ఔట్‌సోర్సింగ్ సంస్థలు అమెరికన్ల వేతనాలను, ఉద్యోగాలను దెబ్బతీసేందుకు హెచ్–1బీ విధానాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని విమర్శకులు అంటుండగా.. దేశంలో నిపుణుల కొరతను తీర్చడానికి ఈ వీసా ఎంతో అవసరమని దాని మద్దతుదారులు వాదిస్తున్నారు.

## పట్టభద్రుల ఓట్లు నమోదు చేయించండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించాం. మూడు జిల్లాలో పట్టభద్రుల ఓటరు నమోదు చేయాలి. పార్టీ కార్యకర్తలు ఆక్టివ్‌గా ఉండాలి. హైదరాబాద్ ఇంచార్జి మంత్రిగా నేను, రంగారెడ్డి ఇంచార్జి మంత్రిగా శ్రీధర్ బాబు, మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా దామోదర రాజనరసింహ ఆయా జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల, ఎంపీలు, పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఓటరు నమోదు ప్రక్రియ జరుగుతుంది.

ఈ మధ్య సర్‌లో భాగంగా ఓట్ల తొలగింపు ప్రక్రియ జరుగుతుంది. 2001లో జరిగినపుడు అర్హత ఉన్న ఒక ఓటు కూడా మిస్ కాకుండా చూసారు. ఇప్పుడు ఒక పార్టీకి లాభం జరిగేలా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ మీద అవిశ్వాసం పెట్టే స్థాయికి వెళ్ళింది. ఓట్లు తొలగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామిక పార్టీగా రాజ్యాంగం మీద విశ్వాసం ఉన్న పార్టీగా పోరాడుతుంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న పట్టభద్రులు తమ ఓటు నమోదు చేసుకోవాలి. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎక్కడ పట్టభద్రులు ఉన్నా వారి ఓటు హక్కు నమోదు అయ్యేలా చూసుకోవాలి.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అని కుమార్ యాదవ్, చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జి భీమ్ భరత్, నైనా జైస్వాల్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## భూ చిక్కుముడులకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయం తెలంగాణ పట్టణ భూ గరిష్ఠ పరిమితి చట్టం (యూఎల్సీ) కింద పాక్షికంగా క్రమబద్ధీకరించిన, క్రమబద్ధీకరించని కాలనీలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హత ఉన్న కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు గతంలో జారీ చేసిన జీవో నం.455, 456, 747, 92 కింద వచ్చిన పెండింగ్ యూఎల్సీ దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించే విధంగా ఆదివారం నాడు మెమో నెం.48062/యూఎల్సీ/ఏ1/2026-1, జారీ చేసినట్లు వెల్లడించారు.

అర్హత కలిగిన కేసుల్లో నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని ప్రక్రియలు పూర్తి చేసి క్రమబద్ధీకరణ చర్యలు తక్షణం చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

### 2016లో జీవో.. అమలు మాత్రం శూన్యం

యూఎల్సీ సమస్యల పరిష్కారానికి గత ప్రభుత్వం 2016లో జీవో జారీ చేసినప్పటికీ, ఆ జీవోను అమలు చేయకపోవడంతో ఏళ్ల తరబడి దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయని అన్నారు.

### 22ఏ సమస్యలకు ఒక్కొక్కటిగా పరిష్కారం

ఈ నెల 16న శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్షన్ 22ఏ తో ముడిపడి ఉన్న 10–12 కీలక అంశాలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తామని ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.

ఇప్పటికే 22ఏ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం, ఆ తర్వాత జి.ఓ 118కు అనుగుణంగా మెమో జారీ, ఆ వెంటనే జిఓ 76కు అనుగుణంగా మెమో ఇవ్వడం జరిగిందన్నారు. 22ఎలో ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ, డిటిసిపి మున్సిపల్ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తూ ఉత్తరులు జారీ చేయడం జరిగిందన్నారు. తాజాగా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న యూఎల్సీ దరఖాస్తుల పరిష్కారానికి స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చామన్నారు. మిగిలిన అన్ని సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపిస్తామని తెలిపారు.

### ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

"దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని, వారికి ఇబ్బందులు కలిగిస్తున్న ప్రతి భూ సమస్యను పరిశీలించి, చట్టం, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అన్నారు.

## పేదింటికి ఆహార భద్రత

(మొదటి పేజీ తరువాయి)

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలో ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం తమ ప్రభుత్వమని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పథకం లేదన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని వ్యక్తం చేశారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక 16.32,810 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు. తెలంగాణలో మొత్తం కలిపి 1,06,28,092 రేషన్ కార్డులు ఉన్నాయని, దీంతో 3,42,57,109 మంది ఆహార భద్రత లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం కలిపి 3,72,658 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో మొత్తం రేషన్ కార్డుల 1,08,011 ఉండగా ఈ రోజు కొత్తగా గరిడేపల్లి మండలంలో 20,258, పాలకీడు మండలంలో 9,095, నేరేడుచర్ల మండలంలో 14,035 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని మంత్రి అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలకు కడుపునిండా భోజనం పెడుతున్నామని గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలు, బీర్ల తయారీ,రైస్ మిల్లర్లు అక్రమాలకు పాల్పడానికి ఉపయోగపడ్డాయని తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి, ప్రతి ఒక్క మనిషికి 6 కిలోల చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నామని రాష్ట్రంలో 85 శాతం మంది జనాభాకు కడుపునిండా అన్నం పెట్టే పథకం పెట్టడం చాలా సంతృప్తి నిచ్చిందని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం హుజూర్ నగర్ లోను,కొత్త రేషన్ కార్డులను తిరుమలగిరి నుండి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, అర్హులై ఉండి ఎవరికైనా కార్డు రానివారికి దరఖాస్తు చేసుకున్నచో కొత్త రేషన్



కార్డులు ఇప్పించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అగ్రికల్చర్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న,జిల్లా ఎస్పీ కే.నరసింహ,హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి తహసిల్దార్ సైదులు, వాజిద్, స్రవంతి,మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం

### ఎమ్మార్పీఎస్ టిజీ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడిగా ఎర్ర యాదగిరి

**పెద్ద అడిశర్లపల్లి, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడిగా ఎర్ర యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం దేవరకొండలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పోతం సహదేవుడు ఆయనను డివిజన్ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు.

ఈ సందర్భంగా ఎర్ర యాదగిరి మాట్లాడుతూ దళితుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ దళితుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

అనంతరం పెద్ద అడిశర్లపల్లి మండల కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎర్ర యాదగిరిని ఘనంగా సన్మానించారు.



నూతనంగా డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రామావత్ దామోదర్, ధర్మాపురం శ్రీనివాస్, కొండల యాదవ్, ఉప్పల కోటేశ్వర్, గుండాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణములు సంస్థలు చట్టాన్ని మోడీ సర్కారు బలహీనం చేసింది

### మల్లూరు చంద్రశేఖర్(గుమస్తాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి)

### గుమస్తాల పోరాటాలకు సీఐటీయూ అండ

### కొలికపోగు సర్వేశ్వరరావు(సీఐటీయూ జిల్లా కమిటి )

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** దేశంలో దుకాణములు మరియు సంస్థల చట్టాన్ని మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్లు తెచ్చి బలహీన పరిచి కార్పొరేట్ మాల్స్ యాజమాన్యాలకు అనుకూలంగా మార్చి దుకాణములలో పని చేసే గుమస్తాలకు ద్రోహం చేస్తుందని ఖమ్మంజిల్లా గుమస్తాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని రావి వీర వెంకయ్య భవనంలో జరిగిన పట్టణ గుమస్తాల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో అతిథిగా పాల్గొన్న మల్లూరు మాట్లాడుతూ 08 గంటల పని కాస్తా 12 గంటలకు పెరిగిందని,శ్రమకు తగిన ఫలితం లేదని,పండుగ, జాతీయ,క్యాజువల్ సెలవులు లేవని ,ఆదివారాలు కూడాసెలవులు లేవని, కార్మికాధికారులు దుకాణాలకు,సంస్థలకు వెళ్ళి తనిఖీలు



చేసి కార్మికుల బాగోగులు గూర్చి అడిగే హక్కు పోయిందని అన్నారు. అనంతరం పాల్గొన్న సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ గుమస్తాలు తమ హక్కుల సాధన కోసం చేసే పోరాటాలకు సీఐటీయూ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ గుమస్తాల సంఘం అధ్యక్షులు అల్లంశెట్టి రాంబాబు,ఓలేటి రమాదేవి,జాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రభుత్వం మరో ముందడుగు

### ఇందిరా మహిళా శక్తి - అమ్మకు అక్షరమాల కార్యక్రమంతో మహిళలకు అక్షరాభ్యాసం

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహిళల్లో నిరక్షరాస్యతను నిర్మూలించి ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఇందిరా మహిళా శక్తి - అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని గంగారం గ్రామంలో నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలోని డ్వాక్రా మహిళల్లో నిరక్షరాస్యులుగా ఉన్న సుమారు 40 మంది మహిళలకు అక్షరాభ్యాసం చేయించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. చదువుకు వయస్సుతో సంబంధం లేదని, ప్రతి మహిళ అక్షరాస్యత సాధించడం ద్వారా తన కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వామి కావచ్చని తెలిపారు. మహిళలు చదువును నేర్చుకోవడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ, మహిళా సాధికారత కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డ్వాక్రా మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా అందుతున్న బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, ప్రతి మహిళను లక్షాధికారిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

మహిళలు విద్యతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని, సంఘాల ద్వారా పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో



ఉపసర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు ఎం. మోహన్, ఎం. రవి, అంగన్‌వాడీ టీచర్ కే. రూప, మహిళా డ్వాక్రా గ్రూప్ సభ్యులు ఎం. మంజుల, సి. నర్సింగ్‌రావుతో పాటు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి కేటీఆర్ ప్రశ్నల వర్షం

(మొదటి పేజీ తరువాయి)

"ఆ 8 వేల ఎకరాల భూమి ఎక్కడుంది? స్వాధీనం చేసుకున్న 2,400 ఎకరాలు ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబర్‌లో ఉన్నాయి? ఆ వివరాలతో తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. రుజువు చేయలేకపోతే సిరిసిల్ల ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### నేతన్నల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు?

బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాంలు, ఇతర ప్రభుత్వ ఆర్డర్లతో నేతన్నలకు రూ.3,313 కోట్ల విలువైన పని కల్పించి, వారి ఆదాయాన్ని రూ.20 వేలకు పెంచామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసి, ఇతర ఆర్డర్లను దళారులకు కట్టబెట్టి నేతన్నల ఉపాధిని దెబ్బతీసిందని ఆరోపించారు.

"నేతన్నల బకాయిలు రూ.60 కోట్లు ఎప్పుడు చెల్లిస్తారు? నిలిపివేసిన 10% యార్న్ సబ్సిడీ, రూ.5 లక్షల నేతన్న బీమా ఎప్పుడు పునరుద్ధరిస్తారు? తేదీలు ప్రకటించాలి" అని ప్రశ్నించారు. వీవింగ్ పార్క్, అపరెల్ పార్క్ ప్రారంభించి కార్మికులను యజమానులుగా మార్చే ప్రణాళికలను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు.

### రైతన్నకు ఇచ్చిన మాట ఏమైంది?

రైతుబంధును రూ.15 వేలకు పెంచుతామని, కౌలు రైతులకు కూడా ఇస్తామని హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. "ఎగ్గొట్టిన రైతుబంధు బకాయిలు, రూ.2 లక్షల రుణమాఫీ సంపూర్ణ అమలు, నిలిచిపోయిన రైతుబీమా పునరుద్ధరణ ఎప్పుడు చేస్తారు? స్పష్టమైన తేదీలు ప్రకటించాలి" అని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రూ.1,604 కోట్లతో చేపట్టిన మల్కపేట రిజర్వాయర్ నుంచి అప్పర్ మానేరుకు నీటిని ఎప్పుడు తరలిస్తారో చెప్పాలన్నారు.

### అభివృద్ధి, విద్య, సంక్షేమంపై ప్రశ్నల వర్షం

బీఆర్ఎస్ హయాంలో సిరిసిల్లను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చామని, రూ.400 కోట్లతో మంజూరైన జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కాలేజీకి నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. రూ.1,564 కోట్లతో సిరిసిల్ల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.40 కోట్ల బకాయిలు విడుదల చేయాలని కోరారు.

ఆసరా పెన్షన్లను రూ.4 వేలకు ఎప్పుడు పెంచుతారని, 33 నెలలుగా మహిళలకు బాకీ ఉన్న రూ.82,500 మహాలక్ష్మి సాయం, కల్యాణలక్ష్మి తులం బంగారం హామీ ఏమైందని నిలదీశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థినులకు స్కూటీలు, ఆటో డ్రైవర్లకు రూ.12 వేల సాయం వంటి హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ–ఏలో చేర్చే హామీ, నిలిపివేసిన గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ, దళితబంధు, బీసీబంధు పథకాలను ఎప్పుడు పునరుద్ధరిస్తారో చెప్పాలని కోరారు. చైతన్యానికి ప్రతీక అయిన సిరిసిల్ల గడ్డపైకి వస్తున్న ముఖ్యమంత్రి, ప్రజల పక్షాన తాము లేవనెత్తిన ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పి, తన పర్యటనకు సార్థకత చేకూర్చాలని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు.

## సీజేపీ నిరసనకు వాంగ్‌చుక్ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

జీవితాంతం శాంతిమార్గంలో నడుచుకున్న మహాత్మ గాంధీ జన్మదినం–అక్టోబర్ 2న నిర్వహించే నిరసన శాంతియుతంగా ఉంటుందన్నారు. గతంలో కేంద్ర మాజీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వ్యతిరేకంగా సీజేపీ నిర్వహించిన నిరసనల్లో వాంగ్‌చుక్ ప్రధాన పాత్ర పోషించారు. ఆయన నిరాహార దీక్ష చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఓటర్ల జాబితాల సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలోని పలు అంశాలపైన ఎన్నికల కమిషనర్లే అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ వివాదం రాజుకున్న విషయం తెలిసిందే. ఈ అభ్యంతరాలను కాదని సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ నేతృత్వంలో ఎన్నికల సంఘం ముందుకు వెళ్లిందని ఆరోపణలు వస్తున్నాయి. ఎన్నికల సంఘంలో కీలక నిర్ణయాలను తమకు తెలియకుండానే తీసుకున్నారంటూ ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. ఇందుకోసమే అక్టోబర్ 2న నిరసన కార్యక్రమాలు నిర్వహించబోతోంది.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### - కలెక్టర్ చంద్ర శేఖర్

**నల్గొండ అక్షిత ప్రతినిధి:** ఉమ్మడి నల్గొండ జిల్లా తైక్వాండో క్రీడాకారులు తైక్వాండో పోటీలలో రాణించి రాష్ట్రస్థాయిలో సీఎం కప్‌లో మెడల్స్ సాధించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.




ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని పాత గ్రామర్ స్కూల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా తైక్వాండో క్రీడాకారులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. నల్గొండ,యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలనుండి సుమారు 200 మంది బాలురు 100 మంది బాలికలు ఈ శిక్షణలో పాల్గొంటుండగా, వీరందరూ వివిధ కేటగిరీలకు సంబంధించి ఉన్నారని జిల్లా క్రీడలు అభివృద్ధి అధికారి అక్బర్ అలీ జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని క్రీడలలా కాకుండా తైక్వాండో భిన్నమైన, శారీరక ,మానసిక దారుఢ్యాన్ని పెంపొందిస్తుందని, అందువల్ల క్రీడాకారులు పోటీలను బాగా అభ్యసించి అన్నిస్థాయిలో మెడల్స్ సాధించడమే కాకుండా రాష్ట్రస్థాయిలో సీఎం కప్ లో కూడా మెడల్స్ సాధించాలని అన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




# రామన్నపేటలో ఆగిపోయిన రైళ్లను పునరుద్ధరించాలి

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన రామన్నపేట బీజేపీ నాయకులు**

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** రామన్నపేటలో గతంలో నిలిపివేసిన నారాయణాద్రి, ఫలక్‌నుమా, పల్నాడు ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ రామన్నపేట బీజేపీ నాయకులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. రామన్నపేట మీదుగా నడిచే రైళ్లను నిలిపివేయడంతో ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిలిపివేసిన రైళ్లను తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ విషయంపై కిషన్ రెడ్డి స్పందిస్తూ సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి, రైళ్ల పునరుద్ధరణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, సికింద్రాబాద్ ఇన్‌చార్జ్ వీరెల్లి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, స్టేట్ కౌన్సిల్ సభ్యులు వనం అంజయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్, రామన్నపేట మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి!

**ఆర్మూర్, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని వన్నెల్(కే) గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, త్యాగాలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గజ్జెల విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు పోతోల్ల రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు సాంబార్ శ్రీనివాస్, పండరి, జిందం నారాయణ, సామల గంగసాగర్, సాంబారు గిరి తదితరులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి ఉత్సవాలు

**వరంగల్, అక్షిత బ్యూరో:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి ఉత్సవాలను బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్‌లోని గోపాలస్వామి గుడి సమీపంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్, కూడా చైర్మన్ గుండు సుధారాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, లు పాల్గొని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

బాపూజీ తెలంగాణ ఉద్యమం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల



అభ్యున్నతికి చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అధికారులు పుష్పలత,ఆర్డీవో సుమ, వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, అధికారులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

**ఆర్మూర్, అక్షిత బ్యూరో:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పరితపించిన తెలంగాణవాది, పద్మశాలీల ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా నందిపేట పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకున్న మహనీయుడు కొండా



లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. బలహీన వర్గాల సంక్షేమం, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చందన్ గంగాధర్, మాన్పూర్ భూమేష్, బొడ్డు రాజశేఖర్, బాల గంగాధర్, తిరుమల జనార్ధన్, చిల్మెల విట్టల్, హనుమాన్లు, దంతాల ఆనంద్, తాళ్ల ప్రకాష్, చింత శ్రీనివాస్, సాగర్, శ్రీను, తాళ్ల ధర్మపురి, సుధాకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పబ్బు రాజు మాతృమూర్తికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పబ్బు రాజ్ గౌడ్ మాతృమూర్తి శనివారం మృతి చెందారు. ఆదివారం సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతోపాటు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.



# ప్రధాని నరేంద్ర మోడీ 25 ఏళ్ళ పరిపాలనకు నిదర్శనం సేవా సంకల్ప అభియాన్

**రక్తదానం శిబిరాన్ని ప్రారంభం చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:**

ప్రధాని నరేంద్ర మోదీ సుదీర్ఘకాలంగా దేశానికి, ప్రజలకు అందిస్తున్న నిరంతర సేవ ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. 25 సంవత్సరాల ప్రజా సేవ పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకుని చేపట్టిన 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగరంలోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభం చేశారు. అనంతరం రక్తదానం చేసిన పలువురు బీజేవైఎం నాయకులకు పండ్ల రసం అందించారు.

ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ మానవత్వంతో చేసే రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా బీజేవైఎం నాయకులు, యువకులు, మోడి అభిమానులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం




అభినందనీయం అన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గత 25 ఏళ్ల పాటు నరేంద్ర మోడీ అహర్నిశలు శ్రమిస్తూ పని చేయడం ఎంతో గర్వకారణం అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వం, మార్గనిర్దేశంలో భారతదేశం అన్ని రంగాల్లో ఎంతో ప్రగతిని సాధిస్తుందని తెలిపారు. నరేంద్ర మోడీ తిరుగులేని నాయకుడిగా 25 ఏళ్ళ పాటు ప్రజా సేవ ప్రపంచ దేశాలకు ఆదర్శం అన్నారు. మోదీ ఆశయాలకు అనుగుణంగా యువత సామాజిక సేవలో ముందుండాలని పిలుపు నిచ్చారు. మోడీ సేవలను స్ఫూర్తిగా తీస్కొని రక్తదానంతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టి ప్రజలకు సేవలందించాలని పిలుపు నిచ్చారు. మోడి ఆశయాలను స్పూర్తిగా తీస్కొని బీజేవైఎం నాయకులు ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో కూడ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఇలాగే ఎల్లప్పుడు కొనసాగేలా దేశ ప్రజలకు మరింత సేవ చేసేలా భగవంతుడు శక్తిని ప్రసాదించాలని వేడుకున్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అభివృద్ధి బాట పట్టిందని. ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు లబ్ధిచేకూరుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మోడి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ఇంకా అభివృద్ధి చేంది. గొప్ప ప్రగతిని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి కార్పోరేటర్లు చొప్పరి జయశ్రీ, పొన్నం లక్ష్మీ మొండయ్య, మాసం గణేష్, గాజ రమ శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, బీజేపి నాయకులు గుజ్జ శ్రీనివాస్, అవదుర్తి శ్రీనివాస్, చంద్రమౌళి, ఆనంద్, శివరాజ్, గాయత్రి, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఆశ్రు బేగం

**కొడంగల్ మండలం హస్నాబాద్ జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయురాలికి అరుదైన గౌరవం..**

**తాండూరు అక్షిత ప్రతినిధి:** కొడంగల్ మండలం హస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపా ధ్యాయురాలిగా సేవ లందిస్తున్న ఆశ్రు బేగంకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని, వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆమె ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారి విద్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసానికి కృషి చేస్తూ, పాఠశాల అభి వృద్ధిలో భాగస్వామ్య మవుతున్న ఉపా ధ్యాయులను గుర్తించి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డులకు ఎంపిక చేశారు. ఈ క్రమంలో ఆశ్రు బేగం సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడం పట్ల హస్నాబాద్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ),



పరిగి ఎమ్మెల్యే, తాండూరు ఎమ్మెల్యేతో పాటు విద్యాశాఖకు చెందిన అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ఆశ్రు బేగంకు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపా ధ్యాయులు అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం పట్ల ఆశ్రు బేగం సంతోషం వ్యక్తం చేశారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని, తెలిపారు. ఆమెకు సహచర ఉపా ధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం జంగం సుధాకర్,వృత్తి : మున్సిపాలిటీ వర్కర్, ఈనెల 26 న ఉదయం పూట వైన్ అండ్ డైన్ రెస్టారెంట్ ప్రక్కన బస్టాండ్ వద్ద చెత్త సేకరిస్తుండగా గుర్తుతెలియని మృతి దేహాన్ని గుర్తించడు.పోలీసులకు సమాచారం తెలుపగా ఇతను భిక్షాటన చేసే వ్యక్తిగా వయస్సు 60 సంవత్సరాలు, 5.5 అడుగుల ఎత్తు, టీ షర్టు ధరించడని పోలీసులు తెలిపారు సరైన ఆహారం నీరు అందక బక్క చిక్కి చనిపోయినట్లుగా గుర్తించారు. ఇట్టి గుర్తుతెలియని మగ వ్యక్తిని గుర్తించి పోలీసులు పంచనామ నిర్వహించమని కాజీపేట సిఐ శ్యాంసుందర్ తెలిపారు



# విలువైన కాపర్ తీగ కోసం..దొంగతనాలు

**వరుస చోరీలతో..వేలాది రూపాయలు నష్టపోతున్న సోమిడి రైతులు**

**కాజీపేట, అక్షిత ప్రతినిధి:**

వర్షాలు కురియక బావులలోని అరకోర నీటితో వ్యవసాయం చేస్తున్న రైతులను దొంగలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అప్పులు చేసి, విద్యుత్ మోటార్లను సమకూర్చుకొని..వరి పంట వేసుకున్న రైతులను



వరుస చోరీలు తీవ్ర నష్టానికి గురిచేస్తున్నాయి. వరుసగా రెండు రోజులు జరిగిన ఈ చోరీలతో.. రైతులు లక్షల రూపాయలు నష్టపోయారు. విద్యుత్ ను ఆన్ చేసే స్టార్టర్ నుంచి బావి లోపలికి మోటార్ ను కలిపి ఉన్న విద్యుత్ తీగలు చోరీకి గురవుతున్నాయి. ఈ తీగల విలువ దాదాపు పదివేల రూపాయల వరకు ఒక్కొక్క మోటార్కు ఉంటుంది. రెండు రోజులపాటు జరిగిన చోరీలలో దాదాపు 20 మంది రైతులకు చెందిన విద్యుత్ తీగలను దొంగలు ఎత్తుకెళ్లారు

**విలువైన కాపర్ కోసమే..**

సోమిడి రైతుల వెంట దొంగలు పడడం చర్చనీయాంశంగా మారింది. చాలా విలువైన కాపర్ కోసమే విద్యుత్ తీగల దొంగతనం జరుగుతుంది. ఇలా దొంగిలించిన విద్యుత్ తీగలను అక్కడే కాల్చి అందులోని కాపర్ ను ఎత్తుకెళ్లారు. ఇప్పటికైన పోలీసులచే పెట్రోలింగ్‌ను చేయించేలా ప్రజాప్రతి నిధిలు తగు చర్యలు తీసుకోవాలని సోమిడి రైతులు కోరుతున్నారు

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను హనుమకొండ జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు కూరపాటి వెంకట నారాయణ, సంగం వెంకట్రాజం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఎమ్మెల్యే, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కార్పొరేషన్ చైర్మన్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితాన్ని ప్రజల కోసం, ముఖ్యంగా వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అంకితం చేసిన మహనీయుడని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించడంతో పాటు తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. బడుగు,



బలహీన వర్గాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించాలన్న బాపూజీ ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ చూపిన మార్గంలో నడుస్తూ వెనకబడిన తరగతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన సేవలు, త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ

**అబ్దుల్లాపూర్‌లో ఘనంగా బాపూజీ జయంతి వేడుకలు**

**లోకేశ్వరం, సెప్టెంబర్ 27 (అక్షిత న్యూస్):** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా జీవించి,ఆశయ సాధన కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ,అని పద్మశాలి సంఘం నాయకులు కొనియాడారు. మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

స్థానిక మార్కండేయ మందిర ఆవరణలో బాపూజీ చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో బాపూజీ పోషించిన చారిత్రాత్మక పాత్రను వక్తలు స్మరించుకున్నారు. పదవులను, అధికారాలను తృణప్రాయంగా త్యజించి, మలిదశ ఉద్యమానికి ఆయన దిశానిర్దేశం చేసిన తీరును కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలే ఊపిరిగా



బతికిన బాపూజీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొజ్జ రాం,కార్యదర్శి జి. ముత్యం,సభ్యులు రాజేశ్వర్,డి.నరసయ్య, తులసీరామ్, అంగరి గంగాధర్, భూమానందం, భోజరాం, తదితరులు పాల్గొన్నారు.





# అమరావతి ప్లాట్ ఓనర్స్ నూతన కమిటీ ఎన్నిక

**తొర్రూరు, అక్షిత న్యూస్ :**

అమరావతి వెంచర్ ప్లాట్ ఓనర్ల సంఘం నూతన కమిటీని ఆదివారం డివిజన్ కేంద్రంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా ఎల్. సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా భూక్య పార్వతీ రాథోడ్, సుద్దాల సుధాకర్, యాకూబ్, బొల్లోజు శోభ, కోశాధికారిగా కోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా గుగులోతు వెంకన్న, గాదె రవీందర్ రెడ్డి, కోడెం రామస్వామి, గుగులోతు భద్దు సింగ్, ముఖ్య సలహాదారులుగా ప్రభాకర్ రావు,చిట్యాల శంకర్, పంజాల రంగయ్య, దామోదర్ రెడ్డి, లింగాల నరసయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వై.ఉప్పలయ్య ఎన్నికయ్యారు.సహాయ కార్యదర్శులుగా గుండె ఎల్లమ్మ, పిల్లి నాగరాజు, గుగులోతు యాకూబ్, పానుగంటి కళమ్మ, ఆర్గనైజర్‌గా రామ్ చందర్ లు ఎన్నికయ్యారు. సభ్యులుగా జక్కుల సాయిలు, నేతావత్ శంకర్, పుప్పాల సంపత్,పొన్నం మహేందర్, బి.నరేష్, కేతిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, జె.వెంకన్నలు నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎల్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...వెంచర్ అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. భూమిపై పెట్టుబడి పెడితే భవిష్యత్తు బంగారు మయంగా మారుతుందన్నారు.

ప్రతి ఒక్కరూ వెంచర్ అభివృద్ధికి సహకరించి, సొంతింటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు. వెంచర్ లోని ప్లాట్ల ఓనర్ల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.

# సిరిసిల్ల కొత్త బస్టాండ్‌లో దుర్వాసనతో ప్రయాణికుల అవస్థలు

**పశువుల మూత్ర విసర్జనతో పరిసరాల్లో అపరిశుభ్రత..**

**అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**

**రాజన్న సిరిసిల్ల, అక్షిత బ్యూరో:** సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద దుర్వాసనతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ పరిసరాల్లో పశువులు సంచరిస్తూ మూత్ర విసర్జన చేయడంతో అక్కడ అపరిశుభ్ర వాతావరణం నెలకొని, తీవ్ర దుర్వాసన వస్తోందని




ప్రయాణికులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రయాణికులు కొత్త బస్టాండ్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే బస్టాండ్ పరిసరాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు సరిగా లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పశువుల మూత్ర విసర్జన కారణంగా దుర్వాసన భరించలేని స్థాయిలో ఉంటోందని వారు పేర్కొంటున్నారు.



బస్టాండ్‌లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్థానికులు అంటున్నారు. గతంలో సుమారు తొమ్మిదేళ్ల పాటు అధికారంలో ఉన్న సమయంలో స్థానిక మంత్రి కేటీఆర్ హయాంలోనూ ఈ సమస్యపై తగిన శ్రద్ధ చూపలేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం, సంబంధిత అధికారులు కూడా ఈ సమస్యను పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్ పరిసరాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, పశువులు బస్టాండ్‌లోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, మూత్ర విసర్జన ప్రాంతాలను శుభ్రపరిచి క్రిమిసంహారక మందులు పిచికారీ చేయాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్**

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన మహనీయుడు, మాజీ మంత్రి స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా హనుమకొండలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా నాయకుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషి, త్యాగం, నిబద్ధత భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధన కోసం బాపూజీ చేసిన నిరంతర పోరాటాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన చూపిన ప్రజా సేవా మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు, ఉద్యమ స్ఫూర్తి, ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు

**- చేనేత కార్మికులు, పద్మశాలీల ఆధ్వర్యంలో నివాళులు**

**- నిరుపేద వితంతు మహిళలకు రూ.10 వేల ఆర్థిక సాయం**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను రామన్నపేట మండల వ్యాప్తంగా చేనేత వృత్తిదారులు, కార్మికులు, పద్మశాలీలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో గ్రామ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యాలయం వద్ద ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సామాజిక సేవలు, చేనేత కార్మికుల సంక్షేమం కోసం సాగించిన కృషిని స్మరించు కున్నారు. నిరుపేద వితంతు మహిళలకు ఆర్థిక సాయం



కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా గట్టుప్పల గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అప్పం లక్ష్మయ్య, ఆయన మనవరాలు నిహారిక పుట్టినరోజు సందర్భంగా నిరుపేద వితంతు మహిళలు మిర్యాల అంజలి, ఈపూరి సునితలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కొండ లక్ష్మణ్ బాపూజీ ట్రస్ట్ కార్యనిర్వాహకులు కొంగరి జానయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు మిర్యాల ఉపేందర్ చేతుల మీదుగా ఈ సాయం అందించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు వనం పురుషోత్తం, రుద్ర వెంకటేశం, శంభు లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు గంజి నరసింహ, వనం సత్తయ్య, గంజి లక్ష్మయ్య, వనం నర్సింహ, వనం వెంకటేశం, రావేటి రమేశ్, రావేటి సతీష్, కొంగరి నిరంజన్, మిర్యాల సత్తయ్య, చిక్క బాబూరావు, గజం భాస్కర్, వనం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ నాయకుల సమావేశం

**కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**

**గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

**కొండపాక/కుకునూర్ పల్లి అక్షిత ప్రతినిధి:** కుకునూరుపల్లి మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్లో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందూరి అయిలయ్య అధ్యక్షతన మండల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పాల్గొని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ



పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమిరెడ్డి, ఉమ్మడి కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కొనయపల్లి సర్పంచ్ మంజుల రాములు, మాజీ సర్పంచులు బోడపట్ల ఆయిలం, ఋషి, రాజలింగం మంగోలు ఉప సర్పంచులు రవి, కర్ణాకర్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రాగం వెంకట్, మండల ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను రామన్నపేట మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను,



ఆశయాలను స్మరించుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, అధ్యక్షులు ఈడెం శ్రీనివాసరాధా, మాజీ డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ జెల్లా వెంకటేష్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, కార్యదర్శి నాగభూషణం, పున్న వెంకటేశం, వనం చంద్రశేఖర్, మండల చేనేత సహకార సంఘాల అధ్యక్షుడు పెండం వేణు, వరం సుధాకర్, వనం కిష్టయ్య, జిల్లా దత్తాత్రి, దొంత నాగరాజు, సూర్యపెల్లి చంద్రమోహన్, గంజి అశోక్, వనం విటల్, రచ్చ దయాకర్, గంజి చంద్రయ్య, పాండు, భవనాఋషి, బోడ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పామిరెడ్డిపల్లి వైరాగ్యగిరికి మహర్దశ

**అక్టోబర్ 12 నుంచి గిరిప్రదక్షిణకు శ్రీకారం**

**వైరాగ్యగిరి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తాం**

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి అక్షిత ప్రతినిధి:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలోని మహిమాన్వితమైన శ్రీ వైరాగ్యగిరిశ్వర స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా సహకరిస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. ఆదివారం పామిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి వైరాగ్యగిరి చుట్టూ గిరిప్రదక్షిణ కోసం అభివృద్ధి చేసిన మార్గాన్ని పరిశీలించారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్‌తో కలిసి గిరిప్రద క్షిణ మార్గం అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై చర్చించారు. వైరాగ్యగిరి ఆలయానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాశస్త్యం, చారిత్రక నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భవి ష్యత్తులో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలన్న సంక ల్పంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. అక్టోబర్ 12, 2026న గిరిప్రదక్షిణ మార్గ సంప్రోక్షణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ముందుగానే పరిశీలించారు. వేదపండితుల సూచనలు, గ్రామస్తుల ఆకాంక్షలకు అనుగుణంగా కార్యక్ర



మాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. గిరి ప్రదక్షణ మార్గంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అంశాలపై కూడా దృష్టి సారిస్తామని చెప్పారు. గతంలో కెనాల్ పనులు పూర్తయిన సందర్భంగా వచ్చిన తొలి నీటితో పరమశివుడికి అభిషేకం చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే, అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం వైరాగ్యగిరిశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అరుణాచలంలో నిర్వహించే గిరిప్రదక్షిణ తరహాలో పామిరెడ్డిపల్లి వైరాగ్యగిరి గిరిప్రదక్షిణ కూడా భక్తజనంతో కళకళలాడేలా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# సోషల్ మీడియా వారియర్స్‌దే కీలక భూమిక

**ప్రతిపక్షాల ప్రచారానికి వాస్తవాలతో ధీటైన సమాధానం ఇవ్వాలి**

**కేసులకు భయపడొద్దు.. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం**

**డీసీసీ అధ్యక్షుడు శివసేన రెడ్డి**



**వనపర్తి అక్షిత ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో సోషల్ మీడియా వారియర్స్ కీలక భూమిక పోషించాలని డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారానికి వాస్తవాలు, గణాంకాలతో ధీటైన సమాధానం ఇవ్వాలని సూచించారు. పార్టీ కోసం సోషల్ మీడియా వేదికగా పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కేసులు, బెదిరింపులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు మేఘా రెడ్డి, డీసీసీ చీఫ్ శివసేన రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ చీఫ్ శివసేన రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, ఆర్థిక భారాల మధ్య కూడా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని శివసేన రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలు, రైతులు, నిరుద్యోగులు, బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో ఆర్థిక, సామాజిక సంస్కరణలు చేపట్టిందన్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి పథంలో నడుస్తున్న పరిస్థితులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్స్‌పై ఉందన్నారు. సోషల్ మీడియా, ఇతర సామాజిక మాధ్యమాలు అందుబాటులో లేని సమయంలో ప్రజలను చైతన్యవంతం చేయడంలో పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా కీలక భూమిక పోషించాయని శివసేన రెడ్డి గుర్తుచేశారు. ఆయా సందర్భాల్లో రాజకీయ పార్టీల విధానాలు, ప్రభుత్వ నిర్ణయాలు, ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా తనదైన పాత్ర పోషించిందన్నారు. అప్పట్లో పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారం చేరితే.. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రతి ఒక్కరి చేతిలో ఉన్న శక్తివంతమైన వేదికగా మారిందన్నారు. ముఖ్యంగా జెన్ జీకి సోషల్ మీడియా ప్రధాన వేదికగా నిలుస్తోందని, యువత ఎక్కువగా సామాజిక మాధ్యమాల ద్వారానే సమాచారం తెలుసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో సులభమైన భాషలో వివరించాలన్నారు. ( ఈ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మం చారి, ధనలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, బి. కృష్ణ, వివిధ మండలా ధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, నక్క రవి కిరణ్, నరహరి, రామ్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సుల్తాన్ భాషా, వివిధ మండలాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయుడు

**ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం**

**జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని, సర్వస్వాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నగరంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్ట్ వద్ద నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, మాట్లాడారు. తెలంగాణ కోసం పోరాడుతున్న సమయంలో ఎలాంటి పదవులు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆశపడకుండా తన శక్తినంతా రాష్ట్ర సాధనకే ధారపోసిన గొప్ప రాజకీయ కర్మశీలి బాపూజీ అని యెన్నం కొనియాడారు. కేవలం ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా నిజాయితీ, నిబద్ధత, త్యాగం, ఆత్మగౌరవానికి ప్రతిరూపంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. నాటి ఉద్యమ సమయంలో తన ఇంటినే వేదికగా మార్చి పోరాట స్ఫూర్తిని రగిలించారని, పాలకులు ఆ ఇంటిని కూల్చివేసినా న్యాయపోరాటం చేసి వచ్చిన పరిహారాన్ని కూడా మళ్లీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసమే వెచ్చించిన త్యాగశీలి అని గుర్తుచేశారు. దేశానికి మహాత్మా గాంధీ ఎలాగో, తెలంగాణకు కొండా లక్ష్మణ్ బాపూజీ కూడా అదే స్థాయిలో




ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. బాపూజీతో కలిసి ఉద్యమంలో పాల్గొనడం తన అదృష్టమని, ఆయన చూపిన నిజాయితీ, నిష్ఠ నేటి రాజకీయ నాయకులకు, అధికారులకు గుణపాఠమని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాలు, కార్మికుల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటాన్ని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) హరిప్రియ, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, కార్పొరేటర్లు తిరుమల వెంకటేష్, పద్మశాలి సంఘం నాయకులు పానుగంటి బాలరాజ్, దాసు వెంకటేష్, కోడి సుకుమార్, సత్యనారాయణ, సూర్య ప్రతాప్, భీంపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం శక్తి మహిళలకు ఉల్లాస్ పరీక్ష విజయవంతం

**- ఏపీఎం ఎస్. యాదగిరి**

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:** మహిళా సంఘాల్లోని నిరక్షరాస్య మహిళలకు అక్షరజ్ఞానం కల్పించి, వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాయపోల్ ఏపీఎం ఎస్. యాదగిరి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమ్మకు అక్షరమాల పేరుతో మహిళలకు విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు.



రాయపోల్ మండలంలోని మహిళా సంఘాల్లో 693 మంది నిరక్షరాస్య మహిళలను గుర్తించి, వారికి అక్షరజ్ఞానం అందించే విధంగా వాలంటరీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ కూడా అందించినట్లు తెలిపారు.

అక్షరాలు నేర్చుకున్న మహిళలకు నిర్వహించిన ఉల్లాస్ పరీక్ష ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో



విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా మహిళల్లో అక్షరజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు, వారు రోజువారీ జీవితంలో చదవడం, రాయడం వంటి విషయాల్లో స్వయం ఆధారితంగా మారేందుకు అమ్మకు అక్షరమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు.పరీక్ష నిర్వహణను సెర్ప్ సిబ్బంది పర్యవేక్షించగా, వివిధ గ్రామాల వీవీఏలు వాలంటీర్లుగా విధులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీసీలు నాగరాజు, కుమారస్వామి, అంజమ్మ, నితుషా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు కవిత, కార్యదర్శి సౌందర్య, గ్రామ సంఘం అధ్యక్షురాలు ప్రసన్న, వీవీఏలు యు. నర్సింహులు, సుభద్ర, వినోద, మల్లేశం, లక్ష్మి, ఉదయభాను, సుమలత, నరేందర్ రెడ్డి, నరేష్, శోభ, కల్పన, రేణుక, విజయ, లావణ్య, మమత, కృష్ణ, తదితరులతో పాటు వివిధ గ్రామాల వీవీఏలు, మహిళలు పాల్గొన్నారు.

# పబ్బు రాజుగౌడ్ మాతృమూర్తికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పబ్బు రాజ్ గౌడ్ మాతృమూర్తి పబ్బు వజ్రమ్మ శనివారం మృతి చెందారు. దండు మల్కాపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పబ్బు వజ్రమ్మ అంతిమయాత్రకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై పబ్బు వజ్రమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు మున్సి పల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ దంపతులు, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసార్ల శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, సర్పంచులు పాల్గొని నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, సెప్టెంబర్ 27:** ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు ఎమ్మెల్యే



బండారి లక్ష్మారెడ్డిని సైనిక్‌పురిలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పాఠశాలల నిర్వహణకు సంబంధించిన సమస్యలు, విద్యా రంగంలో ఎదురవుతున్న ఇబ్బందులు, యాజమాన్యాలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# తుప్రాన్‌పేటలో అనుమానాస్పదంగా వృద్ధురాలు మృతి

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండలం, తూప్రాంపేట గ్రామంలో 70 సంవత్సరాల వయసు గల వృద్ధురాలు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ తెలిపిన వివరాలు ప్రకారం. తూప్రాన్ పేట గ్రామానికి చెందిన మంటిపల్లి యాదమ్మ (70) గత సుమారు 50 సంవత్సరాలుగా తూప్రాన్ పేట గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27వ తేదీ ఆదివారం సుమారు ఉదయం 8:45 గంటలకు మంటిపల్లి శ్రీశైలం ఇంటి వద్దకు వెళ్లి తలుపు తెరిచి చూడగా మంటిపల్లి యాదమ్మ మంచంపై మృతిచెంది ఉన్నట్టుగా గుర్తించారు. సమాచారం అందుకున్న బంధువులు అక్కడికి చేరుకొని మృతురాలిని పరిశీలించగా యాదమ్మ మృతదేహంపై మెడ భాగంలో చిన్న



చిన్న గాయాలు ఉన్నట్లు గుర్తించి ఆమె మృతిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మరణానికి గల కారణాలను, పరిస్థితులపై దర్యాప్తు చేపట్టినట్లు సిఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు తరలించి, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ వెల్లడించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**సమసమాజ స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్లలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం



కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. సామాజిక న్యాయం, సమసమాజ స్థాపన కోసం బాపూజీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని మంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమిస్తున్న నాయకులు, కార్యకర్తలకు తన నివాసాన్నే కార్యాలయంగా అందించి ఉద్యమానికి అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం, త్యాగాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. మహాత్మా గాంధీ తర్వాత ప్రజలచే 'బాపూజీ'గా గౌరవంగా పిలిపించుకున్న నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని మంత్రి పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను నేటి యువత తెలుసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమసమాజ స్థాపన కోసం బాపూజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు.

ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY





# సమాజంపై విశ్వాసం ఉన్న వ్యక్తిని పట్టభద్రులు ఓటు వేసి గెలిపించండి

**జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాస రావు అభ్యర్థన**

**సూర్యాపేట , అక్షిత బ్యూరో:**
సమాజంపై మంచి పట్టు కలిగి ఉండి,పూర్తి విశ్వాసంతో ఉన్న వ్యక్తినని,తానూ ఉమ్మడి ఖమ్మం- నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని,అందుకోసం పట్టభద్రులు తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ గడల శ్రీనివాస రావు అభ్యర్థించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జనసేన పార్టీ పక్షాన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జనసేన పార్టీని బలోపేతం చేయడంతో పాటు అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలనే సంకల్పంతో తాను పని చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు అందక పోవడం,పీఆర్సీ బకాయిలు చెల్లించక పోవడం వంటి సమస్యలపై ప్రస్తావించారు.రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.తనను శాసన మండలికి పంపితే పట్టభద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలను మండలిలో ప్రశ్నిస్తానని పేర్కొన్నారు.నీళు ,,నిధులు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ 10 ఏళ్ల పాటు దొరల పాలన అయ్యిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మిరియాల రామకృష్ణ, సాయి శిరీష,ఎడమ రాజేష్,సరికొప్పుల విజయలక్ష్మి, నాగేశ్వర రావు,రామగిరి శివ సాయి,అరవింద్ కుమార్, పసుపులేటి రామారావు,సాయి నాయుడు,ఏవీ రావు,అజయ్, నాలుగు నియోజక వర్గాలకు చెందిన జనసేన నాయకులు పాల్గొన్నారు.

# మేదినిపూర్‌లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం

**కొండపాక/ కుకునూరుపల్లి, అక్షిత ప్రతినిధి:** కుకునూరు పల్లి మండల పరిధి మెదినిపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ బూర్గు మధు మోహన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కొరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత



రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావిగా పేరుగాంచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయ సాధనలో భాగంగా ఆయనను స్మరించుకుంటూ ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ రహదారి పక్కన గ్రామ ప్రవేశద్వారం వద్ద కొబ్బరికాయ కొట్టి భూమి పూజ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ద మాతరి బాబు మాదిగ, జిల్లా నాయకులు మంద పాండు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తందూరి ఐలయ్య, సిద్దిపేట జిల్లా వార్డు మెంబర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి గద్దె రాజు, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ చినరాజు గారి కిషన్,మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాసంపల్లి పద్మకు మహానంది జాతీయ పురస్కారం

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:**
“నన్నుగన్న నా పల్లె తల్లిరా” పాటతో విశేష గుర్తింపు పొందిన ప్రముఖ గాయని మాసంపల్లి పద్మకు ప్రతిష్ఠాత్మక మహానంది జాతీయ పురస్కారం లభించింది. తెలుగు




వెలుగు సాహితీ వేదిక, వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు ఈ పురస్కారాన్ని టాలీవుడ్, బాలీవుడ్ నటి నుపూర్ ముఖర్జీ, హాస్యనటుడు ఆర్.ఎస్. నంద, కార్యక్రమ నిర్వాహకురాలు వనపర్తి పద్మావతి చేతుల మీదుగా అందజేశారు.
ఈ సందర్భంగా మాసంపల్లి పద్మను జీఎస్పీ మ్యూజికల్ ఛానల్ గడ్డం శ్రీను, కెమెరామెన్ లోకేష్, ఫోక్ మ్యూజిక్ డైరెక్టర్ తుడిమెళ్ల రమేష్, మాసంపల్లి సురేందర్, కంభంపాటి నరేష్, నగేష్, లింగస్వామి, వెంకన్న, బాలకృష్ణతో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందించారు

# ఆధునిక ఫ్రూట్ మార్కెట్‌కు స్థల పరిశీలన

**పండ్ల విక్రయాలు మెరుగుపర్చడానికి, ప్రత్యేక సౌకర్యాల కల్పించేందుకు ఎంతగానో ఉపయోగం**

**వరంగల్, అక్షిత బ్యూరో:**
రైతులు, వ్యాపారుల అవసరాలకు అనుగుణంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఆధునిక ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటుకు ఆదివారం స్థల పరిశీలన చేశారు గీసుకొండ మండలం విశ్వనాథపురం గ్రామ పరిధిలో ప్రతిపాదిత స్థలాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పులి ప్రియాంక సంబంధిత అధికారులు పరిశీలించారు.
రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం,పండ్ల ఉత్పత్తుల



విక్రయానికి అనువైన మౌలిక వసతుల ఏర్పాటు చేయడం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మార్కెట్ ను అభివృద్ధి చేయడం లక్ష్యంగా స్థల పరిశీలన చేశారు. ప్రతిపాదిత స్థలంలోని విస్తీర్ణం, రహదారి, రవాణా, మౌలిక వసతుల లభ్యత తదితర అంశాలను,భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మార్కెట్ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.
ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, వరంగల్ ఆర్డీవో సుమ,జిల్లా ల్యాండ్ సర్వే రికార్డ్స్ అధికారి శ్రీనివాసులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**తెలంగాణ ఉద్యమంలో బాపూజీ పాత్ర కీలకం**

**గోరంట్ల దంపతులకు ఘన సత్కారం**

**పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వనం సత్యనారాయణ**

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**
తెలంగాణ జాతిపిత, ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో పద్మశాలి సంక్షేమ సంఘం, బి-జోన్ వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి గణేష్ మండలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వనం సత్యనారాయణ మాట్లాడుతూ.. ఆసిఫాబాద్ తాలూకా వాంకిడి గ్రామంలో 1915లో జన్మించిన కొండ లక్ష్మణ్ బాపూజీ ప్రాథమిక విద్యను వాంకిడిలోనే అభ్యసించి, ఉన్నత విద్య కోసం హైదరాబాద్ వెళ్లారని తెలిపారు. న్యాయశాస్త్రం అభ్యసించి న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్న సమయంలోనే 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో, అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు.నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం సైతం అనుభవించిన మహోన్నత ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాల్లో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. మూడు సార్లు శాసనసభకు ఎన్నికై, డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా వివిధ పదవులు చేపట్టి వాటికి వన్నె తెచ్చారని పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి పీవీ నరసింహారావుతో ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడినప్పటికీ, పదవుల కోసం వెంపర్లాడకుండా ఆదర్శంగా నిలిచారని అన్నారు. 95 ఏళ్ల వయసులోనూ చలిని లెక్కచేయకుండా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ సమయంలో పార్టీ కార్యాలయం కోసం స్థలం లేని పరిస్థితుల్లో తన నివాసాన్ని పార్టీ కార్యాలయానికి ఇచ్చిన గొప్ప మనసున్న వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ఆయన నివాసాన్ని కూల్చివేయడంతో న్యాయపోరాటం చేసి తిరిగి నివాసాన్ని పొందారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, పోరాటాలు



చిరస్మరణీయమని అన్నారు.

**గోరంట్ల దంపతులకు ఘన సత్కారం**

యోగా, బ్రూస్‌లీలో ప్రతిభ కనబరిచి పలు అవార్డులు, మెడల్స్‌తో పాటు జాతీయ స్థాయిలో ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న రామకృష్ణాపూర్ వాస్తవ్యులు గోరంట్ల గీతాదేవి, దేవేందర్ దంపతులను పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. వారి ప్రతిభను అభినందించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఆడెపు తిరుపతి, కోశాధికారి వేముల వెంకటేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండ కుమార్, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, బూర సారంగపాణి, ఆడెపు లక్ష్మణ్, సభ్యులు నులిగొండ సత్యం, వేముల హరిప్రసాద్, గాదంగి సంతోష్, చిదురాల రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసి యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ**

**-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా**

**ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మంత్రి పదవికి రాజీనామా చేసిన త్యాగశీలి**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా అన్నారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా పాల్గొని కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారని సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని కష్టపడి అభివృద్ధి చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు.



మాటలకు మాత్రమే పరిమితం కాకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం 1969 ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అటువంటి మహనీయుల త్యాగాల ఫలితాలు నేటి తరానికి బంగారు బాటలు వేశాయన్నారు.దకొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక అభ్యున్నతి కొరకు కృషి చేసిన మహనీయుడని ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోష కరమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, ఆయన కీర్తిని చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు.అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి జ్యోతి బిసి సంఘ నాయకులు చిలకమర్రి శ్రీనివాస బాబు జల్ల లక్ష్మీనారాయణ పెండెం జనార్ధన్ కమర్థపు గోపాలరావు బండారు శ్రీను ములక సురేష్ పిల్లలమర్రి కొండలరావు పులిపాటి సంపత్ కుమార్ చందా వీరభద్రం పెండోట సోమేశ్వర చారి జొల్ల వెంకటేశ్వర్లు లింగన బోయిన పుల్లారావు బాసటి హనుమంతరావు కూరపాటి సతీష్ మసనం సీతా రాములు వల్లపు సోమరాజు కోమటి లింగమూర్తి వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** ఆదివారం కలెక్టరేట్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అధికారులు, సంఘాల నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్పతనాన్ని వివరించారు. భారత స్వాతంత్రం ఉద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవాడు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని వివరించారు.
ఈ జయంతి వేడుకల్లో భాగంగా పలువురు సంఘాల నాయకులు మాట్లాడుతు, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలన్నారు. భవిష్యత్తు తరాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి గొప్ప వ్యక్తుల చరిత్రను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇలాంటి మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు.



స్వాతంత్ర సమరయోధుడిగా, ఉద్యమకారుడిగా, రాజకీయ వేత్తగా, సామాజికవేత్తగా కొండా లక్ష్మణ్ బాపూజీ తమ సేవలను అందించారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సత్య నారాయణ, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి కోర్టు నూతన బిల్డింగ్ నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి స్థానిక న్యాయవాదుల వినతి

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**న్యాయవాదులకు సహకరించిన మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నామాల ఆనంద్ కుమార్**

**కల్వకుర్తి,అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆదివారం స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తో కలిసి ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పులబోకెను అందజేసి,శాలువాతో ఘనంగా ఆయనను సత్కరించారు. కల్వకుర్తి కోర్టు నూతన బిల్డింగ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించాలని స్థానిక న్యాయవాదులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే స్థానిక ఆర్ అండ్ బి ఎస్.సి తో ఫోన్లో మాట్లాడి నూతన కోర్టు బిల్డింగ్ నిర్మాణ పనుల ప్రతిపాదనలు అడిగి తెలుసుకున్నారు. అలాగే బిల్డింగ్ నిర్మాణ ప్రతిపాదనలను త్వరలో తనకు అందజేయాలని ఆదేశించారు. లా విభాగం ప్రిన్సిపల్ సెక్రెటరీతో మాట్లాడి బిల్డింగ్ నిర్మాణానికి తనవంతుగా సహకరిస్తానని తెలిపారు. ఏది ఏమైనా అతి తొందరలో కోర్టు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి కృషి చేయాలని న్యాయవాదులను కోరారు.. ఈ కార్యక్రమంలో కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. మల్లేష్, ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్, ఉపాధ్యక్షుడు నాగరాజు, సీనియర్ న్యాయవాదులు వెంకట్ రెడ్డి, చిందం కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి, వెంకట్ రమణ, లక్మన్ రాజు, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై అక్రమ కేసులు కక్ష సాధింపు చర్యలే...!

**బీఎస్పీ ఆర్మూర్ అసెంబ్లీ నాయకులు ఏరోళ్ల ప్రేమ్‌కుమార్**

**ఆర్మూర్, అక్షిత బ్యూరో:**
సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తే ప్రజాగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని బీఎస్పీ ఆర్మూర్ అసెంబ్లీ నాయకులు ఏరోళ్ల ప్రేమ్‌కుమార్ హెచ్చరించారు. ప్రజా సమస్యలను ప్రశ్నించే జర్నలిస్టులపై తప్పుడు కేసులు నమోదు చేసి వేధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.
నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గం మోపాల్ మండలం తాడెం గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరిగిందంటూ వార్తలు వెలుగులోకి తెచ్చిన జర్నలిస్ట్ బస్వరాజుపై కేసులు నమోదు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ప్రేమ్‌కుమార్ అన్నారు. అధికారుల తప్పిదాలను ప్రశ్నించే వారిని భయభ్రాంతులకు గురిచేయడం, జర్నలిస్టులను అణచివేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సరికాదన్నారు. అణగారిన వర్గాలు, ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని చూసే పాలకులు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని



హెచ్చరించారు.
జర్నలిస్ట్ బస్వరాజు ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ఏరోళ్ల ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు.



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**వ్యసనాల వల్ల కలిగే దుష్ప్రభావాల పట్ల అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో నిర్వహించిన “నశా ముక్త్ యువ - వికసిత్ భారత్” 100 వారాల నశా ముక్త్ యువ అభియాన్లో భాగంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య, అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజి రెడ్డి, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ వెంకన్న తదితరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల



కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులు, యువతలో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

**యోగ, ధ్యానం ద్వారా సత్ప్రవర్తన అలవర్చుకోవాలి**

ప్రతి ఒక్కరూ నిత్యం యోగ సాధన, ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు సత్ప్రవర్తనను అలవర్చుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వ్యసనం మనిషిని క్రమంగా బానిసగా మారుస్తుందని, దానికి లోనుకాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ తమకు తామే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమం ఏంజి యం డాక్టర్లు, అధికారులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భీంగల్ మండల కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఎన్నిక

**భీంగల్,అక్షిత న్యూస్:** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం భీంగల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి నగేష్ రెడ్డి మరియు బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యం లో భీంగల్ మండల మైనార్టీ విభాగాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు కలీం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, అందరిని కలుపుకొని పార్టీని ముందుకు నడిపిస్తానని ఈ సందర్భంగా



తెలిపారు.. ఈ సందర్భంగా కింది విభాగాలుగా వీరిని ఎన్నుకున్నారు..
మండల అధ్యక్షుడు: కలీమ్ (పూరణిపేట్).
వైస్ ప్రెసిడెంట్‌లు: హాకిమ్(బాబాపూర్),నదీమ్ (బాబాపూర్) షారుక్ కురిషీ(బాబాపూర్),గౌస్ (బాబాపూర్ కాలనీ),యూసుఫ్(గోన్ గోపుల),అబ్దుల్ కలీక్ (బాబాపూర్),
జనరల్ సెక్రెటరీ: సలీం(బాబాపూర్), అక్బర్(బాబాపూర్),అవేస్ (బాబాపూర్), బబ్లు (బాబాపూర్), అజీజ్ (బాబాపూర్),జావీద్ హుస్సేన్(భీంగల్),
ట్రెజరర్: సయ్యద్ అబ్దుల్ హకీమ్ ( సికింద్రాపూర్),సలీం ( జాగిరియాల్).
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, భీంగల్ మున్సిపాలిటీ చైర్మన్ నాగమణి స్వామి, పట్టణ అధ్యక్షుడు పర్స అనంత రావు, మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు అరిగేలా జనార్ధన్, కౌన్సిలర్లు మరియు సర్పంచులు ఉప సర్పంచ్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...



# పూర్వ విద్యార్థులే పాఠశాలకు ఆస్తి

**ఉపాధ్యాయులు,విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి**

**తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి**

**సూర్యాపేట, అక్షిత బ్యూరో:** పాఠశాలలకు పూర్వ విద్యార్థులే సరైన ఆస్తి, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ఆ రంగంలో ప్రోత్సహించినప్పుడే ఆ ఆస్తిని మనం కాపాడుకోగలిగిన వారము అవుతామని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ సదస్సుకు ఆయన జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి పాల్గొన్నారు.పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గుంటకండ్ల దామోదర్‌రెడ్డి అధ్యక్షతన 8వ వార్షికోత్సవ సదస్సుకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు,సమాజానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయం అన్నారు.తాము చదువుకున్న పాఠశాలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవడం స్ఫూర్తి దాయకమన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను చిన్ననాటి నుంచే గుర్తించి ప్రోత్సహించడంతో పాటు విద్యతోపాటు మంచి విలువలను అలవర్చు కోవాలని సూచించారు.పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ద్వారా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడంతో పాటు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.విద్యార్థి దశలో నేర్చుకున్న క్రమశిక్షణ,విలువలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన పూర్వ విద్యార్థులను ప్రతిభా పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకుని పాఠశాలతో తమకున్న అను బంధాన్ని, విద్యార్థి దశలోని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి తాటి చంద్రశేఖర్,కన్వీనర్ డాక్టర్ వేణుధర్,విద్యాసాగర్,డాక్టర్ పటేల్ నరసింహా రెడ్డి,ఉపేందర్ రెడ్డి, చిలువేరు రఘురాం,రాఘవాచారి, మహేందర్ రెడ్డి,ముత్తంగి సత్యనారాయణ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ నవ భారత సాక్షరత కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ బోయిన వేణు



**ఖమ్మం /అక్షిత బ్యూరో:** నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో ఉల్లాస్ నవ భారత సాక్షరత కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బోయిన వేణు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా ఈవోలు కొరివి రమాదేవి తీగ కోటమ్మ గ్రామ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## గుగ్గిళ్ల దివ్యమూర్తికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ పురస్కారం

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఆదివారం నాడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ పురస్కారం లభించింది. శ్రీ విరాట్ విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ వారు దివ్యమూర్తి ప్రతిభను చూసి ఈ అవార్డును ఎంపిక చేయడం జరిగింది.ఈ అవార్డును దివ్యమూర్తి హనుమకొండలోని జయకృష్ణ



హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఆర్‌ఎస్ నంద ఇతర ప్రముఖుల చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. తదనంతరం దివ్యమూర్తిని ప్రముఖ హాస్య నటులు ఆర్‌ఎస్ నంద మరియు ఇతర ప్రముఖులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని ఇప్పటివరకు తనకు 83 అవార్డులు వచ్చాయని 147 వేదికల మీద సన్మానం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలోజు రాజ్ కుమార్ వనపర్తి పద్మావతి వంగాల శాంతి కృష్ణ ఆచార్య దివ్యమూర్తి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణ కోసం జిల్లా కాంగ్రెస్ నిరసన

**మెదక్ కలెక్టరేట్ ఎదుట భారీ నిరసనకు జిల్లా కాంగ్రెస్ పిలుపు**



**నర్సాపూర్, అక్షితన్యూస్:** ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహారశైలికి నిరసనగా, అలాగే ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. ఆంజనేయులు గౌడ్ తెలిపారు.ఈ నెల 28వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దహనం చేయనున్నట్లు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమానికి టీపీసీసీ నాయకులు, అన్ని బ్లాక్‌లు, మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు.ఓటు హక్కు పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## వల్లభిలో చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో:**



ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రజక సంఘం పెద్దలు గంగిసర్వ రాంబాబు భాస్కర్ గోవిందరావు ఏసు రాముడు వెంకన్న హరీష్ నాగరపు పిచ్చయ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాల సాంస్కృతిక ఉత్సవం

**ఖమ్మం /అక్షిత బ్యూరో:** శ్రీ చైతన్య జూనియర్ కళాశాల సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా శ్రీ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఆడిటోరియం లో వేడుకగా ప్రారంభమైంది. ముఖ్య అతిధిగా విచ్చేసిన విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ విశిష్ట అతిధిగా శ్రీ చైతన్య విద్యాసంస్థల డెరెక్టెస్ మల్లెంపాటి శ్రీవిద్య ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణులు మనోవిశ్లేషకులు అయిన శ్రీధర్ వీరమల్ల మరో అతిథి చావా సత్యనారయణ ప్రసాద్ ఎడ్యుకేటర్ విషనరీ ఫిలాంత్రఫిస్ట్ యస్సిఐటి ఎగ్జిక్యూటివ్ డీన్ డాక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు.

విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మట్లాడుతూ కేవలం 135 మంది విద్యార్థులతో ఒకే ఒక్క క్యాంపస్ లో ప్రారంభమైన చైతన్య జూనియర్ కళశాల నేడు శాఖోపశాఖలుగా విస్తరించిందన్నారు. పోటీ పరీక్షలలో ఎదురయ్యే ఒత్తిడిని తొలగించి విద్యార్థులలో మానసిక ఉత్సాహంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుటకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థులు నేడు రాష్ట్ర దేశ విదేశాలలో వివిధ స్థాయిలలో ఉన్నతంగా స్థిరపడ్డారన్నారు. ఈ నందర్భంగా ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణులు మనోవిశ్లేషకులు అయిన శ్రీధర్ వీరమల్ల మాట్లడుతూ ఎవరికి వారే ఒక విలక్షణమైన వ్యక్తి అని, ఇతరుల కంటే తాము ఏ విషయములోను ఏ మాత్రం తీసిపోమని భావిస్తూ తమను ఇతరులతో పోల్చుకోకపోవడం వల్ల తమపై తమకు నమ్మకాన్ని కల్పించుకోవచ్చు అని సూచించారు.

విద్యార్థులు తమ పట్ల తమ తల్లితండ్రులకు ఉన్న ఆశలను ఆశయాలను మరియు వాటిని సాధించినప్పుడు వారికి కలిగే




ఆనందాన్ని నిరంతరం దృష్టిలో ఉంచుకుంటే లక్ష్యాలను సులభంగా చేదించగలరని అన్నారు. అదే సమయంలో తమ పిల్లల శక్తి సామర్ధ్యాలకు అతీతమైన లక్ష్యాలను వారిపై రుద్దకూడదన్నారు.

ఎటువంటి పరీక్షలలోనైన విజయాలను సాధించాలంటే చదవడం మననం చేసుకోవడం విశ్లేషించుకోవడం మరియు వ్రాయడం లాంటివి నిరంతర సాధనగా చేయాలని చెప్పారు. క్రమశిక్షణ మరియు ప్రణాళిక బద్ధమైన దినచర్య ద్వారా ఎటువంటి పనినైన సులభంగా విజయవంతంగా పూర్తిచేయవచ్చన్నారు.



ఈ కార్యక్రమానికి చావా సత్యనారయణ ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ డా. బి. సాయిగీతిక డిజిఎం డా.రావుతేజ్ చేతన్ మాథుర్ ఏజియంలు సిహెచ్ బ్రహ్మం జి గోపాలక్రిష్ణ జి. ప్రకాష్ డీన్స్ వంశీ డి. శ్రీనివాస్ రావు శ్రీ కృష్ణ కళాశాలల ప్రిన్సిపాల్స్ అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

సభానంతరం విద్యార్థినిలు తమ నృత్యాలు పాటలతో అతిధులను అలరించారు.

# నిరుద్యోగ యువతకు 'ఆసరా'గా ఉద్యోగ మేళా

**నిరుద్యోగ యువతకు "ఆసరాగా" నిలబడటమే ఫౌండేషన్ లక్ష్యం**

**63 కంపెనీలు.. వెయ్యి మంది నిరుద్యోగులు హాజరు...300 మంది నిరుద్యోగ యువతకు జాయినింగ్ సర్టిఫికెట్లు..**

**-ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్**

**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా గత 18 సంవత్సరాలుగా ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ తెలిపారు. యువతకు ఉద్యోగం కల్పించి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో శనివారం చౌటుప్పల్ మండలం తంగడపల్లి జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన రావడం సంతోషంగా ఉందని అన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్, పూదరి యాదయ్య గడ్డం ఇందిరా రాజరత్నం, బత్తుల జయమ్మదాసు ముఖ్య అతిధుల హాజరై వారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్లా శివశంకర్ మాట్లాడుతూ...ఈ జాబ్‌మేళాలో సుమారు 63 ప్రముఖ కంపెనీలు పాల్గొనగా



ఉద్యోగాల కోసం సుమారు 1,000 మంది నిరుద్యోగ యువత జాబ్‌మేళాకు హాజరైనట్లు తెలిపారు.వివిధ కంపెనీల ప్రతినిధులు అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలు, ప్రతిభ ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఈ ప్రక్రియలో సుమారు 300 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక కాగా వారికి వెంటనే జాయినింగ్ సర్టిఫికెట్లు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో ఆసరా ఫౌండేషన్‌ను స్థాపించామని తెలిపారు. గత 18 సంవత్సరాలుగా నిరుద్యోగ యువత కోసం జాబ్‌మేళాలు నిర్వహిస్తూ ఉద్యోగ అవకాశాలను చేరువ చేస్తున్నామని చెప్పారు.



పార్టీలకు అతీతంగా యువతకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఒక్కరికీ సరైన అవకాశాన్ని అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు.

యువత తమకు లభిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ఉద్యోగంలో చేరిన తర్వాత కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని బొల్ల శివశంకర్ సూచించారు.

యువత తమకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు యువత పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్ల కవిత, ఫౌండేషన్ ప్రతినిధులు విజయ్, రాఘవ, సమ్మత్, భాస్కర్, మురళి, అబ్బాస్, రాజశేఖర్, రమేష్, ఉత్తరయ్య, సాయి, నరేష్, భారీ సంఖ్యలో నిరుద్యోగ యువత, వారి తల్లిదండ్రులు, ఉద్యోగ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫిల్మ్‌మేకింగ్‌తో యువతలో సృజనాత్మకతకు కొత్త అవకాశాలు..

**టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**కల్వకుర్తి, అక్షిత న్యూస్:** టాస్క్ కార్యాలయం,హైదరాబాద్ విద్యార్థుల్లో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు,వారి సృజనాత్మకతను ప్రోత్సహించే లక్ష్యంతో

లిహైదరాబాద్ టాస్క్ కార్యాలయంలో మొబైల్ ఫిలిం మేకింగ్ అండ్ సినిమా ఆటోగ్రఫీ పేరుతో ఒకరోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు..వివిధ కళాశాలలకు చెందిన 56 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ వర్క్‌షాప్‌లో మొబైల్ ఫిల్మ్‌మేకింగ్, ఫోటోగ్రఫీ ప్రాథమిక అంశాలు, కెమెరా టెక్నిక్స్, ఫ్రేమింగ్, లైటింగ్, విజువల్ స్టోరీటెల్లింగ్,ప్రాథమిక సినిమాటోగ్రఫీ తదితర అంశాలపై విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ అందించారు..స్మార్ట్‌ఫోన్‌తోనే మంచి విజువల్స్‌ను ఎలా రూపొందించాలి,ఒక కథను ఆకట్టుకునే విధంగా ఎలా చిత్రీకరించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా.టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వర్క్‌షాప్‌కు హాజరైన విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి,వారి ఆసక్తులు, నేర్చుకున్న అంశాల గురించి తెలుసుకున్నారు రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో టెక్నాలజీ యువతకు ఎన్నో కొత్త అవకాశాలను అందిస్తోంది.ఒకప్పుడు ఫిల్మ్‌మేకింగ్ లేదా మంచి ఫోటోగ్రఫీ చేయాలంటే ఖరీదైన కెమెరాలు,ప్రత్యేకమైన పరికరాలు అవసరమయ్యేవి,కానీ ఇప్పుడు మన చేతిలో ఉన్న స్మార్ట్‌ఫోన్‌తోనే మంచి ఆలోచనను, మంచి కథను,మంచి విజువల్‌ను ప్రపంచానికి చూపించే అవకాశం ఉంది.విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా,తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రాక్టికల్



నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలి. ఫోటోగ్రఫీ, ఫిల్మ్‌మేకింగ్,కంటెంట్ క్రియేషన్ వంటి రంగాల్లో ప్రతిభను పెంచుకుంటే భవిష్యత్తులో ఉపాధి అవకాశాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కూడా సృష్టించుకోవచ్చు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడతాయి.విద్యార్థులు ఇక్కడ నేర్చుకున్న విషయాలను కేవలం వర్క్‌షాప్ వరకే పరిమితం చేయకుండా,వాటిని ఆచరణలో పెట్టాలి. కొత్తగా నేర్చుకోవాలనే ఆసక్తి, సృజనాత్మక ఆలోచన,నిరంతర సాధన ఉంటే ఏ రంగంలోనైనా మంచి అవకాశాలను అందిపుచ్చు కోవచ్చు అని అన్నారు.అనంతరం వర్క్‌షాప్‌ను విజయ వంతంగా పూర్తి చేసిన 56 మంది విద్యార్థులకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు,

విద్యార్థులతో కలిసి కార్యక్రమం గురించి చర్చించి,వారి భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో..ఫిల్మ్ మేకింగ్ ట్రైనింగ్ సభ్యులు రోషన్ తో పాటు టాస్క్ ప్రతినిధుల బృందం మరియు వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ పోరాటం నేటి మహిళా లోకానికి స్ఫూర్తి కావాలి

**ఐలమ్మ స్ఫూర్తితో మహిళలందరూ కలిసి బెల్ట్ షాపులు లేకుండా చేయాలి...**

**-నారాయణపురంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ...**

**-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చాకలి ఐలమ్మ పోరాటం నేటి మహిళా లోకానికి స్ఫూర్తి కావాలని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణ పూర్ మండల కేంద్రంలో శ్రీవెంకటేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ గ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాలలో జన్మించి నాటి అన్యాయాన్ని ధిక్కరించిన వీర వనిత ఐలమ్మ అని అన్నారు.

ఐలమ్మ స్ఫూర్తితో మహిళలందరూ కలిసి బెల్ట్ షాపులు లేకుండా చేయాలని పిలుపునిచ్చారు.మునుగోడు ప్రాంతం గత కొన్ని ఏళ్లనుండి నుండి సాగునీరు లేక ఎడారిలా మారిదన్నారు.గత ప్రభుత్వం శివన్న గూడెం రిజర్వాయర్ ఏర్పాటు చేస్తానని శంకుస్థాపన చేసి మధ్యలోనే వదిలేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సీఎం రేవంత్ రెడ్డి తో ఎన్నోసార్లు డిండి ప్రాజెక్టు నుండి వచ్చేలా ఏర్పాటు చేయాలని చెప్పానన్నారు.

అదే విషయమై నకిరేకల్ సభలో సీఎంతో మాట్లాడి ఒప్పుకున్నాకే శాలువా కప్పానని తెలిపారు. దానికి కూడా రేవంత్ రెడ్డిని మొన్నటి వరకు తిట్టి మంత్రి పదవి కోసమే కలిసానని తనను బద్నాం చేస్తుంద్రని అన్నారు.

తనకు మంత్రి పదవి ఇవ్వడం అనేది సీఎం రేవంత్ రెడ్డి చేతిలో లేదని, అధిష్టానం చేతిలోనే ఉందని మరోమారు గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎంతో స్థానిక ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి మాట్లాడతానన్నారు. మిగిలిన రెండు సంవత్సరాల కాలంలో నియోజకవర్గ సమస్యలని తీర్చి అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకెఎంఎస్ 4వ జాతీయ మహాసభలకు సర్వం సిద్ధం

**28న ఖమ్మంలో భారీ ప్రజా ప్రదర్శన భారీ బహిరంగ సభ**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం పట్టణంలో సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) 4వ అఖిల భారత మహాసభలు నిర్వహించనున్నట్లు విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు తెలిపారు.మహాసభల్లో భాగంగా సెప్టెంబర్ 28న మధ్యాహ్నం 12 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుంచి భారీ ప్రజా ప్రదర్శన ప్రారంభమై ఎస్ ఆర్ అండ్ బియన్ఆర్ డిగ్రీ కాలేజీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కాలేజీ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ బహిరంగ సభకు ఏఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య అధ్యక్షత వహిస్తారు. సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డా. ఆశిష్ మిట్టల్ జాతీయ ఉపాధ్యక్షులు నిర్భయ్ సింగ్ జెవి చలపతిరావు, జాతీయ కార్యదర్శి బాలచందర్ షడంగీతో పాటు పంజాబ్ ఉత్తరప్రదేశ్ ఒడిశా బీహార్ పశ్చిమ బెంగాల్ అస్సాం తమిళనాడు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తదితర రాష్ట్రాలకు చెందిన నాయకులు ప్రసంగించనున్నారు.

సెప్టెంబర్ 29న ఉదయం 9 గంటలకు జాతీయ అధ్యక్షుడి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డా. గోపినాథ్ ఆహ్వానం ప్రొ. మనోరంజన్ మహంతి ప్రారంభోపన్యాసంతో మహాసభ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.మహాసభల్లో సౌహార్ద ప్రతినిధుల సందేశాలు జాతీయ కమిటీ పిలుపు ఉద్యమ నిర్మాణంపై సమీక్ష వివిధ తీర్మానాలు భవిష్యత్ కర్తవ్యాలపై చర్చలు జరుగుతాయని తెలిపారు. అలాగే నూతన జాతీయ కార్యనిర్వాహక కమిటీని ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు.

వ్యవసాయాన్ని కాపాడండి రైతాంగాన్ని రక్షించండి అనే నినాదంతో జరుగుతున్న ఈ మహాసభల్లో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం రైతులు--వ్యవసాయ కార్మికుల




సమస్యలు ప్రభుత్వాల విధానాలపై చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు.సెప్టెంబర్ 28న జరిగే ప్రజా ప్రదర్శన బహిరంగ సభలను ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కవర్ చేసి ప్రజలకు సమాచారం అందించాలని ఏఐకెఎంఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భిక్షపతి

తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారు ఐలయ్య

జాతీయ ఉపాధ్యక్షులు జాతీయ కార్యవర్గ సభ్యులు వి. చలపతిరావు, వి. కోటేశ్వరరావు మండల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**గంగాధర (అక్షిత న్యూస్):** గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ



సందర్భంగా సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల ప్రసాద్ మాట్లాడుతూ బాపూజీ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని, అనగారిన వర్గాల హక్కుల కోసం, మరియు వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. సమసమాజ స్థాపన కోసం జీవితాంతం పోరాడుతూ ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అతని సేవలను కొనియాడారు.

# మియాపూర్ డివిజన్‌లో ప్రసాద్స్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం, అభినందనీయం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు చేపట్టిన ప్రసాద్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ , రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ , మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్. ఆదివారం నాడు జనప్రియ వెస్ట్ సిటీ ఫంక్షన్ హాల్ లో 20వ ఉచిత మెగా హెల్త్ కార్యక్రమం ప్రసాద్స్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినారు.

ఈ ఉచిత క్యాంపు తో ఇప్పటివరకు ఇది 50వ సేవా కార్యక్రమం అని తెలిపారు.ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ,డైరెక్టర్ దోనేపూడి రమాదేవి ,డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపులో కార్డియాలజీ క్యాంపు ని రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ ప్రారంభించారు . అలాగే జనరల్ విభాగంలో గైనకాలజీ, కన్ను, డెంటల్, ఆర్థో,క్యాన్సర్ వంటి విభాగాలను మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రారంభించారు, వీరితో డివిజన్ సీనియర్ నాయకులు మాధవరం గోపాల్ రావు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని జనప్రియ వెస్ట్ సిటీ కాలనీ అధ్యక్షులు సందీప్ రెడ్డి పూర్తి గా పర్యవేక్షించారు, ముఖ్యంగా సందీప్ రెడ్డి ని ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ మేగా హెల్త్ క్యాంపులో అన్ని




రకాల ఆరోగ్య పరీక్షలు ఈసీజీ, 2 డి ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి , రక్త పరీక్షలు, డెంటల్, ఐ,అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు . ప్రసాద్స్ ఫౌండేషన్, మెడికవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యమే శ్రీరామరక్ష ముందస్తుగా అన్ని ఆరోగ్య పరీక్షలు చేపించి హెల్త్ ఫర్ ఆల్ అనే నినాదంతో మియాపూర్ పరిసర ప్రాంతాల్లో చక్కటి సమాజ సేవ చేస్తున్న ప్రసాద్ ఫౌండేషన్ ఒక ఉదాహరణ అని వారి సేవలనుకొనియాడారు .

ఈ సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి పలు సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు బుక్స్, అనాథాశ్రమాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ పంపిణీ , కరోనా సమయం లో నిత్యావసర వస్తువులు, స్వైన్ ఫ్లూ మందులు, కరోనా వ్యాక్సిన్స్, స్కూల్లో ఉచిత ఎగ్జామ్ కిట్లు, మహిళా సాధికారత కోసం కుట్టు మిషన్ లు, వెట్ గ్రైండర్స్, తోపుడు బళ్లు, గొడుగులు, తోపుడు బళ్లకు సోలార్ లైట్స్, వంటి అనేక కార్యక్రమాలతో విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు.

ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు డి. వినోద్ చౌదరి ,ఎంఆర్కె చౌదరి, శ్రీ కాంత్, శ్రీను చౌదరి, బాలు, చిన్నా,పెద్దబాబు , భాష , రవి, తులసి, యశ్వంత్,సుబ్బారావు, పెద్ద సంఖ్య లో మహిళలు , మరియు పురుషులు పాల్గొన్నారు. మొత్తం 206 మంది ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు. ఈ ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఇక్కడ ఉన్న అసోసియేషన్ సభ్యులకు మీకు ఎలాంటి అవసరం వచ్చినా మేము అందుబాటులో ఉంటామని, మీకు ఎప్పుడు సమయం కావాలన్నా మీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు అని ఆయన తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**చిలుకూరు, సెప్టెంబర్ 27 (అక్షిత న్యూస్):** సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న సి ఆర్ పి కవిత, పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న (పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్) క్రాఫ్ట్ టీచర్ మల్లం ఝాన్సీరాణి లకు సర్వ శిక్ష అభియాన్ సంఘం నాయకులు ఆదివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలకు విద్యార్థులకు మరిన్ని సేవలు అందించి మనల్ని పొందాలని కోరారు. కార్యక్రమంలో సి ఆర్ పి విజయనిర్మల, తేజ, స్పందన,పార్ట్ టైం ఇన్ స్టకర్లు పర్వతం శ్రీధర్, రెమిడాల కృష్ణమూర్తి, శ్రీరాముల స్వరూప, మల్లెపంగు శోభన్, పసుపు లేటి నరసింహారావు, వట్టికూటి రాధ తదితరులు పాల్గొన్నారు.




## గ్యాస్ సిలిండర్ పేలి వ్యక్తికి తీవ్ర గాయాలు

**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామ పరిధిలోని ఉన్న రామగిరి లో ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి ఓ వ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఇల్లు పూర్తిగా దెబ్బతిన్నది ఎక్కువ మంటలు రావడంతో వంట సామాగ్రి, డబ్బు బంగారం,పప్పు బియ్యం దుస్తులు అన్ని కాలిపోయాయి.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి బాధిత కుటుంబానికి శ్రీపురం హరీష్ రెడ్డి,గుండాల గణేష్ ఆధ్వర్యంలో 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.



## డిగ్రీ అడ్మిషన్లుకు చివరి అవకాశం

**భద్రాచలం, అక్షిత న్యూస్:** భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబరు 28-29 తేదీల్లోవన్ టైమ్ స్పాట్ అడ్మిషన్లు డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసరు కె . జాన్ మిల్టన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.. ఇప్పటి వరకు దోస్త్‌లో నమోదు చేసుకొనివారు, సీటు రాని వారు, సీటు వచ్చిన జాయిన్ కానివారు ఈ అ వకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు..



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రల విద్యార్థుల సైతం సర్టిఫికెట్స్ తో నేరుగా కళాశాల కి వచ్చి అడ్మిషన్ పొందవచ్చునని, తెలిపారు. ఈ నేపథ్యంలో కళాశాలలో దోస్తు హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా విద్యార్థులకు ఉచిత సహాయం అందుతుందని ఆయన చెప్పారు..






## వృద్ధుల కండ్లల్లో వెలుగు నింపడమే
# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ లక్ష్యం

**-నారాయణ్ పూర్ మండల కేంద్రంలో**
**17వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం....**
**-వృద్ధులకు నేనున్నాననే భరోసా...**
**-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్ :**

మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాధపడొద్దనే సదుద్దేశంతో తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఉచిత కంటి వైద్య శిబిరాలను నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.ఆదివారం నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫినిక్స్ ఫౌండేషన్,శంకరా కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. 16 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 12306 మందికి కంటి పరీక్షలు చేయించి 2673 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేసి, 5522 మందికి కండ్ల జోళ్లు పంపిణీ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన 17వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో మొత్తం 5 కౌంటర్లలో కండ్లను పరీక్షించుకుంటున్న వృద్ధులను ఎమ్మెల్యే ఆత్మీయంగా పలకరిస్తూ వైద్య శిబిరం జరుగుత 'న్న తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. ఆపరే షన్లకు ఎంపికైన వృద్ధులను ఆత్మీయంగా పలకరిస్తూ నేనున్నానని భరోసా ఇచ్చారు. ఒక వృద్ధ మహిళకు బీపీ పెరుగుతున్న తీరును చూసి ఆమెను కూర్చొబెట్టుకుని దగ్గరుండి పరీక్షలు చేయించారు.

ఆదివారం జరిగిన 17 వవిడత కంటి వైద్య శిబిరంలో 976 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 183 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికాగా వీరిలో 111 మందిని వెంటనే హైదరాబాద్ లోని శంకరా కంటి ఆసుపత్రికి పంపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,వైద్యులు పాల్గొన్నారు.

## పాఠశాలలో గ్రామ పంచాయతీ కార్యక్రమం నిర్వహించడం సిగ్గుచేటు

**చిన్నంబావి, అక్షిత న్యూస్:** చిన్నంబావి మండలం అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ లేకపోవడం దురదృష్టకరమని గ్రామ సర్పంచ్ రుద్రమోణి ప్రశాంతి అన్నారు. గ్రామంలో గ్రామ సభలు నిర్వహించడానికి కూడా గ్రామపంచాయతీ కార్యాలయం లేకపోవడం ప్రజా ప్రభుత్వంలో సిగ్గుచేటు అని ఆమె తెలిపారు. గ్రామంలో గ్రామ సభ నిర్వహించాలంటే విద్యార్థులు చదువుకునే పాఠశాలలో మా గ్రామ పంచాయతీ కార్యక్రమం నిర్వహించుకోవాలి. ఇది ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సిగ్గుచేటు. సొంతం మండల మంత్రి జూపల్లి కృష్ణారావుకి ఎంపీడీఓకి,చేతులు జోడించి నమస్కరించి అడుగుతున్న మా గ్రామకి పంచాయితీ భవనం మంజూరు చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాను. మా అయ్యవారిపల్లి గ్రామములో గ్రామ పంచాయతీ భవనం లేకపోవడం వలన చివరికి మా గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం కోసం వచ్చిన అధికారులను ఇలా నెల మీద కూర్చోపెట్టవలసి వస్తుంది. దయచేసి మా గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ భవనం త్వరగా ఏర్పాటు అయ్యేలా అధికారులు, మంత్రి కృషి చేయాలిని అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ రుద్రమణి ప్రశాంతి అన్నారు.



## అమ్మాయి ఆచూకీ తెలపగలరు

**- ఎస్ఐ అపూర్వ రెడ్డి**

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామానికి చెందిన ఆవుల సంధ్యరాణి భర్త అశోక్,(34) సంవత్సరాలు, అను మహిళ ఈనెల 24 తేదీ నాడు మధ్యాహ్నం ఇంట్లో నుండి చేర్యాల మండల కేంద్రానికి చేరుకొని అక్కడ నుండి ఎక్కడికి వెళ్లిందో ఆచూకీ తెలియడం లేదు. ఈ విషయాన్ని సంధ్యారాణి కుటుంబీకులు చేర్యాల పోలీస్ స్టేషన్లో విషయం తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్ఐ అపూర్వ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కడవేర్గు సంధ్యారాణి అనే అమ్మాయి ఎక్కడికి వెళ్లిందో తెలియదు, కనుక ఎవరికన్నా కనపడిన లేక తన గురించి తెలిసిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వగలరని ఎస్సై తెలిపారు.



## తెలంగాణ భూ రక్షణ సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా కర్రోల్ల అన్నమ్మ నియామకం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:** చేర్యాల పట్టణానికి చెందిన కర్రోల్ల అన్నమ్మ ను తెలంగాణ భూ రక్షణ సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య ప్రకటించారు. హైదరాబాద్ హబ్సిగూడలోని హోటల్ సుప్రభాత్ లో జరిగిన రాష్ట్ర సమావేశంలో ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. కొత్తగా నియమితులైన అన్నమ్మను సమావేశంలో పాల్గొన్న నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా కర్రోల్ల అన్నమ్మ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య కి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలోని 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులు వచ్చే వరకు తెలంగాణ భూ రక్షణ సమితి చేస్తున్న పోరాటంలో క్రియాశీలకంగా పని చేస్తానని, ముఖ్యంగా మహిళా అసైన్డ్ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆమె పేర్కొన్నారు. నవంబర్ 19న జరగబోయే అసైన్డ్ భూమి మహాసభను విజయవంతం చేయడానికి కృషి చేస్తానని అన్నమ్మ తెలిపారు.



## గోపినగర్‌లో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గజానంద్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. బుధవారం నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని



గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. యువత ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## హెచ్‌సీయూ ఎన్నికల్లో బీఎస్ఎఫ్ తరఫున స్నేహ వంకుడోతు జనరల్ సెక్రెటరీ పదవికి పోటీ

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం ఎన్నికల్లో జనరల్ సెక్రెటరీ పదవికి బహుజన్ స్టూడెంట్స్ ఫ్రంట్ (బీఎస్ఎఫ్) తరఫున స్నేహ వంకుడోతు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బహుజన విద్యార్థుల స్వయంప్రతిపత్తి, సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులను కేంద్రంగా చేసుకుని ఈసారి బీఎస్ఎఫ్ స్వతంత్రంగా ఎన్నికల బరిలోకి దిగుతోంది. వరంగల్ జిల్లాలోని గిరిజన గ్రామానికి చెందిన స్నేహ జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యాభ్యాసం అనంతరం ఢిల్లీ విశ్వవిద్యాలయంలో డిగ్రీ పూర్తి చేశారు. ప్రస్తుతం హెచ్‌సీయూలో సామాజిక శాస్త్రంలో మాస్టర్స్ చేస్తున్నారు. రిజర్వేషన్ల ద్వారా తనలాంటి ఆదివాసీ, బహుజన విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు లభించాయని, ఆ హక్కుల పరిరక్షణ కోసం విద్యార్థి సంఘం వేదికగా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. బుద్ధుడు, ఫూలే, సావిత్రిబాయి ఫూలే, అంబేద్కర్, రమాబాయి, పెరియార్, కాన్షీరాం వంటి మహనీయుల సమానత్వం, విద్య, స్వాభిమానం, సామాజిక న్యాయం కోసం సాగిన పోరాటాల స్ఫూర్తిని విద్యార్థి రాజకీయాల్లో ముందుకు తీసుకెళ్లడం బీఎస్ఎఫ్ తన రాజకీయ లక్ష్యంగా పేర్కొంది. బహుజన భావజాలాన్ని క్యాంపస్‌లో విస్తృతంగా చర్చకు తీసుకురావడంతో పాటు విద్యార్థుల వాస్తవ సమస్యలపై కార్యాచరణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపింది. ఫెలోషిప్‌లు, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందేలా కృషి చేయడం, మెస్, క్యాంటీన్ ధరలు అందుబాటులో ఉండేలా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం, మహిళలు, దివ్యాంగులు సహా అందరికీ సురక్షితమైన సమ్మిళిత క్యాంపస్ కోసం పనిచేయడం తమ ప్రధాన అంశాలని బీఎస్ఎఫ్ తెలిపింది. విద్యార్థులకు జవాబుదారీతనంతో పనిచేసేలా బహిరంగ సమావేశాలు నిర్వహించి సమస్యలను నేరుగా పరిష్కార ప్రక్రియలోకి తీసుకెళ్లాలని పేర్కొంది. సెప్టెంబరు 28న జరిగే ఎన్నికల్లో స్నేహ వంకుడోతు బీఎస్ఎఫ్ తరఫున జనరల్ సెక్రెటరీ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బహుజన విద్యార్థుల స్వయంప్రతిపత్తి, సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులపై బీఎస్ఎఫ్ తన ఎన్నికల వైఖరిని విద్యార్థుల ముందుంచింది.




## ఐటీడీఏ గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**భద్రాచలం, అక్షిత న్యూస్:** భద్రాచలం ఐ టి డి ఏ, సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదివారం నాడు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని వారు తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ మరియు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరాలలో తప్పకుండా హాజరుకావాలని వారు పేర్కొన్నారు.





## కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలు చిరస్మరణీయం

**- జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్**

**అక్షిత బ్యూరో, మంచిర్యాల:**

స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజా నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలు జిల్లా రెవెన్యూ అధికారి అన్నారు. ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన వేడుకలకు హాజరై బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.




ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారికి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. తెలంగాణ ప్రాంత ప్రజల సమస్యలు, హక్కులు, అభివృద్ధి కోసం విశిష్ట సేవలు అందించారని, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజా సంక్షేమం పట్ల బాపూజీ చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు..

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లపై అధికారుల కసరత్తు

**ఏర్పాట్లను పరిశీలించిన**
**మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**

ఈ నెల 30న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కరీంనగర్ లో నిర్మించిన నూతన సమగ్ర జిల్లా కార్యాలయాల (కలెక్టరేట్) భవన ప్రారంభోత్సవం జరగనుంది. సీఎం పర్యటనను పురస్కరించుకుని ఆదివారం రోజు జిల్లా యంత్రాగంతో కలిసి నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నూతన కలెక్టరేట్ ప్రాంగణాన్ని సందర్శించి, ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగణంతో పాటు చుట్టు పరిసర ప్రాంతాల్లో పర్యటిస్తూ పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ దీపాలు (లైటింగ్), వాహనాల పార్కింగ్ వసతులను స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. ప్రారంభోత్సవ సమయానికి ఎలాంటి లోటు పాట్లు లేకుండా కలెక్టరేట్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పారిశుధ్య విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. సీఎం పర్యటన ఏర్పాట్ల పై నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగర పరిసరాల పరిశుభ్రత, నూతన కార్యాలయ ప్రాంగణంలో మెరుగైన వసతి సౌకర్యాలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.



జిల్లా యంత్రాగం సమన్వయంతో నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది మెరుగైన ఏర్పాట్లు పూర్తి చేసి ప్రారంభోత్సవం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈలు వెంకటేశ్వర్లు, దేవేందర్ రెడ్డి, ఏఈలు, పారిశుధ్య విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలి

**-తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం (టాస్క్) రాష్ట్ర కో-కన్వీనర్ ముల్క సురేష్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన తెలంగాణ ఉద్యమాల పితామహుడు కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న అవార్డు ఇవ్వాలని తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం (టాస్క్) రాష్ట్ర కో-కన్వీనర్ ముల్క సురేష్ డిమాండ్ చేశారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఖమ్మంలోని లకారం ట్యాంక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం ముల్క సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం, నిజాం వ్యతిరేక ఉద్యమం, సహకార ఉద్యమం, తెలంగాణ తొలి మరియు మలి దశ ఉద్యమాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని,ప్రత్యేక తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకున్న మహోన్నత వ్యక్తి అని 97 ఏళ్ల వయస్సులో ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేసిన ఉద్యమ స్ఫూర్తి బాపూజీదని అన్నారు. తన సంపదలో ఎనభై శాతం సమాజానికి అందించడంతో పాటు తెలంగాణ ఉద్యమాల కోసం తన ఇంటిని సైతం అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందే కొండా లక్ష్మణ్ బాపూజీ కన్నుమూయడం తెలంగాణ సమాజానికి దురదృష్టకరమని బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టాస్క్ జిల్లా నాయకులు లింగమూర్తి రఘు భాస్కర్ గిరి సాయిలు సీతారామయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



## విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడిగా నవీన్ చారి

**జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి: తుమ్మలూరు సత్యనారాయణ**

**జనగామ, అక్షిత బ్యూరో:** తెలంగాణ విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల అసోసియేషన్ జనగామ జిల్లా నూతన అధ్యక్షుడిగా జనగామ పట్టణానికి చెందిన చెల్లోజు నవీన్ కుమార్ చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనగామ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మలూరు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నవీన్ చారికి నియామక పత్రాన్ని అందజేశారు.

రాష్ట్ర అధికార ప్రతినిధి ఓదెల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తుమ్మలూరు సత్యనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యతతో ముందుకు సాగి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. విశ్వబ్రాహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని అన్నారు. విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు విశ్వబ్రాహ్మణ జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రత్యేక హక్కులు, సంక్షేమ పథకాలు కల్పించాలని కోరారు. అనంతరం జనగామ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బతోజు రవికుమార్, అధ్యక్షుడిగా చెల్లోజు నవీన్ చారి, ప్రధాన కార్యదర్శిగా దిగోజు సాంబయ్య, కోశాధికారిగా సాతెల్లి రాజుఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వర్ధమాన్ శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా ఇల సోమ నరసింహ చారి, సూతోజు వీరాచారి, ప్రచార కార్యదర్శిగా చేన్నోజు సాహిత్ కుమార్, గౌరవ సలహాదారుగా శశిధర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అలుగూరి హరినాథ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి కలకోటి వీరభద్ర చారి, జిల్లా నాయకులు విష్ణు, కుల సంఘాల నాయకులు దిగోజు నరసింహ చారి, నా రోజు రామేశ్వరాచారి, వల్లబోజు చక్రపాణి, బతోజు సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి**

**ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణం హనుమాన్ పేటలోని సాగర్ రోడ్డుపై కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మిర్యాలగూడ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు



బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఆయన ఆశయాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పేదోడి ఆత్మగౌరవం.. ఇల్లు

**కొత్తపేట తండాలో ఇందిరమ్మ ఇళ్ల ప్రవేశశీలో ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

దామరచర్ల మండలం కొత్తపేట తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్ధిదారుల కుటుంబ సభ్యులను కలిసి వారికి శుభాకాంక్షలు





తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

నూతన గృహాల్లో గృహప్రవేశం చేసుకుంటున్న లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకునే అవకాశం కల్పించినందుకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిజేసి గ్రౌండ్ వాకర్స్ స్వచ్ఛ భారత్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**
మిర్యాలగూడ పట్టణంలోని జిజేసి గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌వీఆర్ ఫౌండేషన్ చైర్మన్, 17వ వార్డు కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణకాంత్ నాయక్ గ్రౌండ్ పరిసరాల, పరిశుభ్రత ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కవిత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, పరిశుభ్ర వాతావరణం ఆరోగ్యకర సమాజానికి ఎంతో అవసరమన్నారు. బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారే ముందుండి శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రౌండ్‌ను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంతో పాటు ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంపొందించేందుకు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ప్రతినిధులు జిల్లా ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ బాలాజీ నాయక్, ఎంఇఓ వెంకన్న నాయక్, వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జానకిరామ్ రెడ్డి, కార్యదర్శులు పులి శ్రీనివాస్ గౌడ్, నామ రత్నకుమార్,

డైరెక్టర్లు సత్యనారాయణ, సక్రాంనాయక్, డాక్టర్ మునీర్, సత్యం, మహేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాధి రాజేశ్వరి, సైదులు, వాకర్ సభ్యులు హేమ్లనాయక్, అనిల్, నాగు నాయక్, శేఖర్, శ్రీనివాస్ లు పాల్గొని

పరిశుభ్రమైన పరిసరాలు - ఆరోగ్యకరమైన సమాజం అనే సందేశంతో నిర్వహించిన కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించేందుకు కృషి చేశారు

## వివాదాస్పదంగా మారిన చాకలి ఐల్లమ్మ జయంతి వేడుకలు

**కుల వివాదం కాస్త కాంగ్రెస్ వర్సెస్ బిజెపి గా మారిన వైనం**

**ఇరు వర్గాల పై కేసులు నమోదు చేసిన పోలీసులు**

**చాకలి ఐలమ్మ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన జిల్లా రజక సంఘం నేతలు**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** కరీంనగర్ పట్టణం లోని చిట్టెల్ల ఐల్లమ్మ చౌరస్తా వద్ద జరిగిన వీరనారి చాకలి ఐల్లమ్మ 131వ జయంతి వేడుకలు తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులకు దారితీశాయి. ఈ వేడుకలు కాస్తా కుల గొడవగా మారి, చివరికి కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ రాజకీయ రంగు పులుముకుంది. ఘటనకు సంబంధించి బాధితులు, రజక సంఘం నాయకులు కరీంనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా శనివారం జరిగిన చిట్టెల్ల ఐల్లమ్మ జయంతి వేడుకలకు హాజరు కావలసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు సమయానికి రాకుండా నాలుగు గంటలు ఆలస్యంగా రావడం , అధికారికంగా నిర్వహించాల్సిన కార్యక్రమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం , జిల్లా అధికారులు అలసత్వం ప్రదర్శించారని , కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా అధికారిక కార్యక్రమంలా వేడుకలు నిర్వహించలేదని, మంత్రి పోన్నం ప్రభాకర్ కనీసం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మాట్లాడకపోవడం లాంటి విషయాలు రజకుల ఆగ్రహానికి కారణమైంది. ఈ సందర్భంగా రజక నేతలు అధికారుల వద్ద నిరసన తెలుపుతుంటే ఓ వ్యక్తి అనవసరంగా కలగజేసుకొని మాట్లాడడంతో గొడవ కాస్త ముదిరింది. రజక నేతలు అనవసరంగా వివాదం సృష్టించడానికి వచ్చిన వ్యక్తిపై చేయి చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. నిరసన సమయంలో వీరనారి చిట్టెల్ల ఐల్లమ్మను, రజక జాతిని వ్యక్తిగతంగా దూషించడమే కాకుండా, రజక యువ నేత మహేష్‌పై కొందరు దుండగులు భౌతిక దాడికి పాల్పడ్డారని కరీంనగర్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు రాచకొండ నరేష్ కరీంనగర్ పోలీసులకు ఆదివారం రోజున ఫిర్యాదు చేశారు. అలాగే చాకలి ఐలమ్మ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.



ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్ మాట్లాడుతూ రజకులను రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని , చాకలి ఐలమ్మ జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవహరించిన తీరు మమ్మల్ని తీవ్రంగా బాధించిందన్నారు. అంతేకాకుండా అనవసరంగా ఓ వ్యక్తి కలగజేసుకొని చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అగౌరవపరిచే రీతిలో వ్యవహారాలు చేస్తే , మా జాతి చూస్తూ ఊరుకుండలా అని ప్రశ్నించారు. అనవసరంగా జయంతి వేడుకల్లో కలుగజేసుకొని గొడవకు కారణమైన కాంగ్రెస్ నేత జెర్రిపోతుల వాసు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జయంతి వేడుకల్లో రజక సంఘం నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారని, ఈ వేడుక ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించిన కార్యక్రమం కాకపోయినా, కాంగ్రెస్ , బిజెపి పార్టీల మధ్య గొడవగా చిత్రీకరించడం భావ్యం కాదన్నారు.




ముఖ్యంగా రజక జాతి టార్గెట్ గా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, ముఖ్యంగా నిన్నటి ఘటన పైన కాంగ్రెస్ చెందిన ఓ వ్యక్తితో ఎస్సీ అట్రాసిటీ చట్టం కింద రజక నేతలపై అక్రమ కేసులు పెట్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్రమ కేసును వెంటనే బేషరతుగా ఉపసంహరించుకోకపోతే , రజకుల ఐక్యత , సత్తా ప్రభుత్వానికి చాటి చెబుతామని ఆయన హెచ్చరించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు మాజీ చైర్ పర్సన్ కీ.శే. రాగం సుజాత యాదవ్ కార్యక్రమం

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:** నల్లగండ్ల లోని వర్టెక్స్ కింగ్ స్టన్ పార్క్ విల్లాస్ క్లబ్ హౌస్ లో కీ.శే. రాగం సుజాత యాదవ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన పెద్దలకు బియ్యం ఇవ్వడం, దేవాలయంలో గంట కట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, ప్రముఖ వ్యాపారవేత్తలు శేరిలింగంపల్లి మరియు తదితర ప్రాంతాల నుండి విచ్చేసిన సీనియర్ నాయకులు, పుర ప్రముఖులు, వేలాది మంది



ప్రజలు హాజరయ్యారు. ముందుగా అందరూ కీ.శే. రాగం సుజాత యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సభా అధ్యక్షులు మాట్లాడుతూ... రాగం వారి ఇంట తీరని విషాదం నెలకొందని, మే 9, 1996 నుండి 30 ఏళ్లకు పైగా రాగం నాగేందర్ యాదవ్ జీవితంలో, ప్రజా సేవలో తోడుగా నిలిచిన రాగం సుజాత యాదవ్ ఇక లేకపోవడం తీరని లోటన్నారు. కౌన్సిలర్ గా (2000–2005), రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్ పర్సన్ గా రెండు పర్యాయాలు సేవలందించి, మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన గొప్ప సేవా మూర్తి అని కొనియాడారు.

నువ్వు లేని లోటు మాటల్లో చెప్పలేను నీ జ్ఞాపకాలతోనే ఇక నా మిగిలిన ప్రయాణం.. మీ కోరిక మేరకు ఇక నా జీవితం ప్రజా



సేవకే అంకితం.. అని రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మన సంప్రదాయం ప్రకారం పెద్దలకు బియ్యం ఇవ్వడం, దేవాలయంలో గంట కట్టే కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. పెద్దల దీవెనలు ఆమె ఆత్మకు శాంతిని చేకూరుస్తాయని తెలిపారు.

అనంతరం విచ్చేసిన వారందరూ భోజనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి, తమ ఆత్మీయురాలికి నివాళులు అర్పించి, తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్సవాల ఆరంభ సూచికగా ధ్వజం ఆవిష్కరణ

**విజయదశమి ఉత్సవాల భూమి పూజ**

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో నిర్వహించనున్న విజయదశమి ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా ఆదివారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ హాజరై భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఉత్సవాల ప్రారంభానికి సూచికగా ద్వజం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ విజయదశమి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఉత్సవాల నిర్వహణకు అవసరమైన



సహకారం అందిస్తామన్నారు.

మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత 28 సంవత్సరాలనుండి విజయదశమి పండుగను జమ్మిపూజ, రావణాసుర దహనం, ప్రత్యేక ఆకర్షణగా క్రాకర్స్ షో నిర్వహించి పట్టణ ప్రజలకు హిందూ ధర్మాన్ని, స్నేహభావాన్ని కుల మతాలకతీతంగా, పట్టణ ప్రముఖుల ఆశీస్సులు, సహకారంతో చేస్తున్న వచ్చే దసరా పండుగను పట్టణ ప్రజలందరూ విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహరెడ్డి, మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి



నవీన్, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రేపాల పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యక్షులు చిలుకూరి శ్యామ్, మిలర్స్ కోశాధికారి గందే రాము, మర్ల శ్రీధర్, గుండా నాగరాజు, ఉప్పల లక్ష్మారెడ్డి, చిల్లంచర్ల అభి, చింతరెడ్డి శ్రీనివాస్రెడ్డి, గాయం ఉపేందర్రెడ్డి, స్కైలాబ్ నాయక్, నూకల వేణుగోపాల్ రెడ్డి, చందోలు నాగభూషణం, కౌన్సిలర్ లక్ష్మణాచారి, వెలుగు ఇందిరా నాగరాజు, మణి, రమేష్, కోడిరెక్క ఇంద్రకుమార్, దుర్గాప్రసాద్, మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి, డి.చిట్టిబాబు నాయక్, బంటు గిరి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కె.రమణ, శ్రీకాంత్, అజయ్, నవీన్, అఖిల్, కె.సాంబాశివారావు, లక్ష్మీనారాయణ, తొండబాబు, మేడి నవీన్లు పాల్గొన్నారు.



## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు

**రంగా రెడ్డి, అక్షిత బ్యూరో:** ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి కేషు రామ్ జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి, సింగోటం లక్ష్మారెడ్డిగా సుపరిచితులైన బీరం లక్ష్మారెడ్డి ఇటీవల మరణించిన నేపథ్యంలో.. ఆయన దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. లక్ష్మారెడ్డి గారి చిత్రపటానికి



పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం బీరం హర్షవర్ధన్ రెడ్డి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించి, తన సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వి. శ్రీనివాస్ గౌడ్, సి. లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డిలతో పాటు పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుడా కాలనీ గణేశ్ ఉత్సవ కమిటీ లడ్డూ వేలం పాట విజేతలు రోజా భారతీ, కుశల్‌లు

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:** స్వామి వివేకానంద యూత్ క్లబ్ హుడా కాలనీ మదీనాగూడ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటీ లడ్డును వేలంపాటలో 25 కిలోల లడ్డుని సినీనటి, ప్రొడ్యూసర్ డాక్టర్.రోజా భారతి (ఖుషి) వరుసగా రెండవ ఏడాది గలవాగా ఈసారి 6,66,666/- కు గెలుచుకున్నారు. మరియు 15 కిలోల లడ్డుని కుశల్ 75,001/- లకి కైవసం చేసుకున్నారు.. యూత్ అసోసియేషన్ ఫౌండర్



నందనం విష్ణు దత్త్ యూత్ సభ్యుల, భక్తుల సమక్షంలో గెలిచినా లడ్డును రోజా భారతి కి, కుశల్ కి అందించడం జరిగింది. విఘ్న వినాయక స్వామి వారి ఆశీస్సులు వారి వారి కుటుంబాలపై ఉండాలని ఆకాంక్షించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక




# స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్

**ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**

తొర్రూరు, అక్షిత న్యూస్: తొర్రూరు పట్టణ కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పట్టణ పద్మశాలి చేనేత సంక్షేమ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాతగా, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడిగా చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ నిజాయితీ, నిబద్ధతకు ప్రతీక అని కొనియాడారు. ప్రజల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన నిరంతరం పోరాటం చేశారని, తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పద్మశాలి చేనేత సంక్షేమ సంఘం అధ్యక్షుడు జంజిరాల మనోహర్, అధ్యక్షుడు మోత్ విక్రమ్, ఉపాధ్యక్షుడు చిదిరాల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ పెండెం వెంకన్న, కోశాధికారి మోత్ శ్రీనివాస్, రేగొండ రామకృష్ణ, చంద రాజు, రేగొండ ఉపేందర్, చిదిరాల శివసాయి, రేగొండ గణేష్, యూసఫ్ పాషా, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో మరోసారి మెరిసిన త్రివేణి విద్యార్థులు

ఖమ్మం /అక్షిత బ్యూరో: ఖమ్మం పట్టణంలోని టీటీడీసీ లో "డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూ రెడిజైన్ టూరిజం అనే అంశంపై జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భాగంగా డిబేట్ క్విజ్ ఎస్సే రైటింగ్ తదితర పోటీలను నిర్వహించారు.



ఈ పోటీల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు సోనాక్షి డిబేట్‌లో తృతీయ స్థానం విజయసహస్ర క్విజ్‌లో నాల్గవ స్థానం సాధించి ప్రతిభ చాటారు. విజేతలైన విద్యార్థులు ఖమ్మం జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో మరోసారి విజయాలు సాధించిన విద్యార్థులను గైడ్ టీచర్స్ షరీఫ్ సరిత ను త్రివేణి పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ సిఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్ ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## నల్లమల ఆదివాసి చెంచు పెంటల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లాలోని నల్లమల అటవీ ప్రాంతంలోని ఆదివాసి చెంచులు నివసించే అప్పాపూర్, బౌరాపూర్, ఈర్లపెంట, మేడిమల్కలు, సుంగిడి గుండాలు, కొల్లం, కొమ్మనపెంట ప్రాంతాల్లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయా చెంచు పెంటల్లోని ఆదివాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా తాగునీరు, ఉపాధి అవకాశాలు, ఆధార్ కార్డులు, రేషన్





కార్డులు, జనన ధృవీకరణ పత్రాలు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు..అలాగే ఆదివాసులు ఎదుర్కొంటున్న వైద్య, ఆరోగ్య సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. చెంచు పెంటల్లో నివసించే ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందేలా ప్రతిరోజూ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పెంటలను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదివాసులు ఎమ్మెల్యేను కోరారు.

**బౌరాపూర్ ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు**

బౌరాపూర్‌లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి రూ.10 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

నల్లమల ప్రాంతంలోని ఆదివాసి చెంచుల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు.ఆదివాసి చెంచుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివమ్మ ,పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు,ఆదివాసి నాయకులు చెంచులు మహిళలు చిన్నారులు స్థానిక నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన.. సింగిల్ విండో చైర్మన్ శ్రీ జంబుల హనుమంత్ రెడ్డి

నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: లింగాల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అంబటిపల్లి ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో రైతుల కోసం ఉచిత వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ శ్రీ జంబుల హనుమంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపయోగకరమైన వేరుశనగ విత్తనాలు బయట అధిక ధర పలుకుతున్నాయనే ఉద్దేశంతో సింగల్ విండో ఆధ్వర్యంలో రైతులందరికీ ఉపయోగపడేలా ఉచిత వేరుశనగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.



కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కంప వెంకటగిరి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ , డైరెక్టర్లు వివిధ గ్రామాల సర్పంచులు, పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డులతో.. తపాలా బిళ్లతో అరుదైన గుర్తింపు!

**డా.జావేద్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వరుస గౌరవాలు**

రంగా రెడ్డి, అక్షిత బ్యూరో: జయనగర్ కాలనీకి చెందిన డా.జావేద్ విద్య, పరిశోధన, సాంకేతిక విజ్ఞానం, సామాజిక సేవ, రైతు సంక్షేమం, రచనా రంగాల్లో విశేష కృషి చేస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారు. ఇప్పటికే గిన్నిస్ ప్రపంచ రికార్డుల్లో భాగస్వామిగా నిలిచిన ఆయనకు తాజాగా మరో గిన్నిస్ ప్రపంచ రికార్డు దక్కడంతో పాటు, రైతు సంక్షేమానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన పేరుతో ప్రత్యేక తపాలా బిళ్ల విడుదల కావడం విశేషంగా నిలిచింది. 1,572 మంది రచయితలతో ప్రపంచ రికార్డు 2026 జూలై 26న తమిళనాడులోని చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో డా.జావేద్ పాల్గొన్నారు. ఒకేసారి అత్యధిక మంది రచయితలు తమ స్వంత పుస్తకాలపై సంతకాలు చేసిన కార్యక్రమంలో మొత్తం 1,572 మంది రచయితలు పాల్గొన్నట్లు గిన్నిస్ ప్రపంచ రికార్డు ధ్రువపత్రంలో పేర్కొన్నారు. ఈ ఘనతకు గుర్తింపుగా చెన్నైలో డా. జావేద్‌కు గిన్నిస్ ప్రపంచ రికార్డు అధికారిక ధ్రువపత్రాన్ని అందజేశారు. ఇంతకుముందు ప్రచురితమైన సుమారు 19.4 అడుగుల ఎత్తు, 1.1 లక్షలకు పైగా పేజీలతో కూడిన భారీ పుస్తకానికి డా. జావేద్ సంపాదకుడిగా వ్యవహరించారు. ఇంజినీరింగ్, వైద్యం, కళలు, శాస్త్ర విజ్ఞానం తదితర విభిన్న రంగాలకు సంబంధించిన పరిశోధనా అంశాలతో రూపొందిన ఈ భారీ పుస్తకానికి గిన్నిస్ ప్రపంచ రికార్డు గుర్తింపు లభించింది.

**రైతు సేవలకు ప్రత్యేక తపాలా బిళ్ల**

రైతుల సంక్షేమం కోసం డా. జావేద్ అందిస్తున్న సేవలకు మరో అరుదైన గౌరవం దక్కింది. భూమిబంధన్ సంక్షేమ సంస్థ ద్వారా రైతుల కోసం చేపట్టిన కార్యక్రమాలను గుర్తిస్తూ తమిళనాడు తపాలా శాఖ ద్వారా ఆయన పేరుతో రూ.5 విలువైన ప్రత్యేక తపాలా బిళ్లను విడుదల చేశారు. భూమిబంధన్ సంక్షేమ సంస్థ వ్యవస్థాపకుడు, సంచాలకుడిగా డా. జావేద్ ఇప్పటివరకు 40కి పైగా గ్రామాలను సందర్శించి రైతులకు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. స్వయంచాలక ఎరువుల పంపిణీ యంత్రం, బిందు సేద్యం, పంటలకు వచ్చే వ్యాధులను ముందుగానే గుర్తించే విధానాల అభివృద్ధిలోనూ ఆయన భాగస్వామ్యమయ్యారు.

**70కి పైగా పరిశోధనా వ్యాసాలు**

విద్య, పరిశోధన రంగాల్లోనూ డా. జావేద్ విశేష కృషి చేశారు. 70కి పైగా అంతర్జాతీయ పరిశోధనా వ్యాసాలను ప్రముఖ పరిశోధనా పత్రికలు, సదస్సుల్లో ప్రచురించారు. 15కి









పైగా అంతర్జాతీయ పరిశోధనా పత్రికలకు సంపాదక మండలి సభ్యుడిగా, సలహా మండలి సభ్యుడిగా, పరిశీలకుడిగా సేవలందిస్తున్నారు. ఆయన పరిశోధనలకు సంబంధించి 12 మేధోసంపత్తి హక్కుల నమోదు పత్రాలు ప్రచురితమయ్యాయి. వాటిలో ఒకటి మంజూరైంది. మరో నాలుగు మేధోసంపత్తి హక్కుల నమోదు పత్రాలు ప్రపంచ మేధోసంపత్తి సంస్థ స్థాయిలో ఎంపికయ్యాయని తెలిపారు. యువ శాస్త్రవేత్త, ఉత్తమ పరిశోధకుడు తదితర విభాగాల్లో 13 అంతర్జాతీయ స్థాయి పరిశోధనా పురస్కారాలతో పాటు సామాజిక సేవకు జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు.

**అంతర్జాతీయ వేదికలపై ప్రసంగాలు**

భారత్‌తో పాటు మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, దుబాయ్, నేపాల్ తదితర దేశాల్లో జరిగిన అంతర్జాతీయ సదస్సుల్లో 15కి పైగా ప్రధాన ప్రసంగాలు, పరిశోధనా ప్రదర్శనలు చేశారు. విద్యార్థులు, అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక అంశాలపై శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నారు. గత 12 సంవత్సరాలుగా ప్రాజెక్టుల సమన్వయకర్తగా వందలాది విద్యార్థుల ప్రాజెక్టులకు డా. జావేద్ మార్గదర్శకత్వం అందిస్తున్నారు. వినూత్న ఆలోచనలను ఉపయోగకరమైన ఉత్పత్తులుగా అభివృద్ధి చేయడంతో పాటు స్వయం ఉపాధి, నూతన వ్యాపార ఆలోచనల వైపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. వివిధ సంస్థలతో కలిసి అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నారు. డా. జావేద్ తల్లిదండ్రులు జయనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆయన తండ్రి దివంగత ఎం.డి. గౌస్ ప్రభుత్వ విద్యారంగంలో పీజీహెచ్ఎంగా సేవలందించి పదవీ విరమణ పొందారు. 2026 ఫిబ్రవరిలో ఆయన కన్నుమూశారు. తండ్రి విద్యారంగంలో అందించిన సేవల స్ఫూర్తితో డా. జావేద్ విద్య, పరిశోధన, యువతకు మార్గదర్శకత్వం వంటి రంగాల్లో ముందుకు సాగుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని బ్రిగ్–ఐసీలో ఎలక్ట్రానిక్స్, సమాచార ప్రసార విభాగంలో ఆచార్యుడిగా డా. జావేద్ సేవలందిస్తున్నారు.

పొందుపరిచిన వ్యవస్థలు, అత్యంత సూక్ష్మ స్థాయి సమగ్ర విద్యుత్ వలయాలు, డిజిటల్ చిత్ర విశ్లేషణ, వస్తు అంతర్జాలం, కృత్రిమ మేధ, యంత్ర మానవ సాంకేతికత వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో ఆయనకు నైపుణ్యం ఉంది. విద్య, పరిశోధన, సాంకేతిక విజ్ఞానంతో పాటు రైతు సంక్షేమం, సామాజిక సేవలకు డా.జావేద్ అందిస్తున్న సేవలకు వరుసగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల జయనగర్ కాలనీ వాసులు, విద్యార్థులు, సహచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కొండా స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

**కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి**

**కలెక్టర్ బి.చంద్రశేఖర్**

నల్గొండ, అక్షిత ప్రతినిధి: నీతి, నిజాయితీగా ముక్కు సూటిగా వ్యవహరిస్తూ న్యాయం, ధర్మం కోసం పోరాడిన గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. వారి ఆదర్శాలు భావితరాలకు అందించాల్సి ఉందన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో పాల కేంద్రం వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1942 లో మహాత్మా గాంధీ స్ఫూర్తితో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ, అనంతరం తెలంగాణ ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారని, స్వాతంత్ర్యానంతరం ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశారని, కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గంలో మంత్రిగా పనిచేశారని తెలిపారు. నిక్కచ్చిగా, నీతి, నిజాయితీలతో ముక్కు సూటిగా వ్యవహరించిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతో ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ న్యాయాన్ని, ధర్మాన్ని పాటించాలని, ఆయన ఆశయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, మండల కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ ఆయన సేవలను ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు

నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం, తెలంగాణ సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యం, తెలంగాణ కోసం పోరాడిన మహనీయుడని అన్నారు. భువనగిరి నుంచి





శాసన సభ్యుడిగా ప్రజలకు సేవలందించారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు.

ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి,జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , కార్పొరేటర్ మామిడి కార్తీక్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పొట్టబోతుల సత్యనారాయణ, బిసి జాతీయ నాయకుడు మిర్యాల యాదగిరి, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు దూకుడు సత్యనారాయణ, పున్నా కైలాస్ నేత,

ఎంబీసీ జాతీయ నాయకులు కొండూరు సత్యనారాయణ, ఎన్సిపి నాయకులు రషీద్,అధికారులు, బిసి సంగం నాయకులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడు పూజారి రవీందర్‌కు సన్మానం

**ఉపాధ్యాయు లోకానికి ఆదర్శం**

వరంగల్, అక్షిత బ్యూరో: ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పూజారి రవీందర్,నిర్మల దంపతులను రోటరీ క్లబ్ హన్మకొండ వారు ఘనంగా సన్మానించారు.

అనేక సంవత్సరాలుగా విద్యార్థులకు ఉత్తమ విద్యను బోధించి గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చినందుకు వారికి వినూత్న రీతిలో విద్యాబోధన చేసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దినందుకు ఆదివారం అనుమకొండలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పూజారి రవీందర్ నిర్మల దంపతులను ఘనంగా సన్మానించారు. ఇటువంటి ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని భావితరాలకు ఉపాధ్యాయ లోకానికి గర్వకారణమని కీర్తించారు.

ఈ కార్యక్రమంలో తెలుగు అకాడమీ చైర్మన్ మాజీ విశ్రాంత అధ్యాపకుడు కూరపాటి వెంకటనారాయణ రోటరీ క్లబ్ హనుమకొండ బాధ్యులు సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో అవకతవకలపై తనిఖీలు

చిలుకూరు, సెప్టెంబర్ 27 (అక్షిత న్యూస్): చిలుకూరు మండలం రామాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో ఆదివారం మండల స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించి పనులు,



జాబ్‌కార్డులు, నిధుల వినియోగంపై వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెర్పుల రాజేష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని కొంతమంది నాయకులు పక్కదారి పట్టించి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఒకే కుటుంబంలో మూడు జాబ్‌కార్డులు ఎలా ఉన్నాయని, ఒక వ్యక్తి పేరుతో ఉన్న జాబ్‌కార్డుపై రూ.27 వేల వరకు ఎలా డ్రా చేశారని అధికారులను ప్రశ్నించారు. అంతేకాకుండా 23-24,24-25 సంవత్సరాల ఆడిట్ లో కూడా కార్యదర్శి, తనిఖీ అధికారుల ప్రమేయంతో విషయం బయటికి రాకుండా చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మండల స్థాయి అధికారి, ఈసీ ప్రసాద్ స్పందిస్తూ.. ఆరోపణలపై అధికార యంత్రాంగం సమగ్రంగా దర్యాప్తు నిర్వహిస్తుందని తెలిపారు. విచారణలో అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్, సోషల్ ఆడిట్ డీఆర్పీ తేజశ్రీ, బీఆర్పీలు గోపమ్మ, ఈసీ ప్రసాద్, వార్డు సభ్యులు గన్న కోటేష్ వర్మ, వెర్పుల రాజేష్, వేమూరి కృష్ణయ్య, మీసాల కిషోర్, మాజీ సర్పంచ్ గంగా లింగయ్య, వీరయ్య, బాబా,పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దండు మైలారంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ముఖ్యఅతిథిగా హాజరైన బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి**

రంగా రెడ్డి అక్షిత బ్యూరో: దండు మైలారం గ్రామంలో బి ఆర్ ఆర్ ఫౌండేషన్, సాయి కీర్తన్ రెడ్డి లెగసీ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆరోగ్యానికి కాపాడుకోవాలంటే నిత్యం తినే ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని తెలిపారు. ఆహారపు అలవాట్లు మార్చు కున్నప్పుడు ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పయనీర్ ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో 360 మందికి సాధారణ చికిత్సలు, సాదూరం డా. ఎమ్మెస్ రెడ్డి, డా.వినయ్ రెడ్డి ల నేతృత్వంలో 650 మందికి కంటి చికిత్స నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కంటి ఆపరేషన్కు అయ్యే ఖర్చులు కానీ, ట్రాన్స్పోర్ట్ తో సహా తనే భరిస్తానని బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రామ్ రెడ్డి తెలిపారు. తండ్రి బాటలో తనయురాలుగా బూడిద అక్షయ రెడ్డి కూడా సేవా భావం దృక్పథంతో ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు మంచి ఆరోగ్యం,అలాగే రోడ్డు సేఫ్టీ అని కార్యక్రమంలో మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు మంగ ఐలేష్ మాట్లాడుతూ మా గ్రామానికి ఇంత పెద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, తన సొంత ఖర్చులతో మన గ్రామానికి ఎంతమంది పేద ప్రజల ఆరోగ్యం కోసం విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బిఆర్ఆర్ ఫౌండేషన్ రామ్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు మంగ వెంకటేష్, ఐలేష్ మాజీ సర్పంచ్ చీమల జగన్నాథ్, వీ నరసింహారెడ్డి, శ్రీనివాస్. పొన్నం రాము,శ్రావణ్, గోపాల్, పీసీ తండా మాజీ సర్పంచ్ రాజు,పొన్నాల జగదీష్,లింగం, సిహెచ్ రవీందర్. శ్రీనివాస్ రెడ్డి. జి రమేష్. బూడిద చిన్న రామిరెడ్డి.తలారి రాజు, సుమన్, దయనంద్,జగదీష్ ,రమేష్,మహేష్,రావుల లింగం, గలయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073